


# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY




SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 209 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ బుధవారం 9 ఏప్రిల్, 2025 పేజీలు : 12 వెల : 2/-


## బీజేపీలోకి టీమ్ ఇండియా మాజీ క్రికెటర్



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** టీమ్ ఇండియాకు కొన్ని మ్యాచ్ లలో మంచి ఇన్నింగ్స్ ఆడిన బ్యాటింగ్ ఆల్ రౌండర్ రాజకీయ నాయకుడి అవతారం ఎత్తాడు. టీమ్ ఇండియాకు కొన్ని మ్యాచ్ లలో మంచి ఇన్నింగ్స్ ఆడిన బ్యాటింగ్ ఆల్ రౌండర్ రాజకీయ నాయకుడి అవతారం ఎత్తాడు. ఎన్నికలు ఇప్పట్లో లేకున్నా.. తన భవిష్యత్ ను రాజకీయాల్లోనే అని నిర్ణయించుకున్నాడు. మొన్నటివరకు ఐపీఎల్ కూడా ఆడిన అతడు.. మంచి స్కోర్లు చేశాడు. ఇటీవలి కాలంలో పెద్దగా ఫామ్ లో లేకపోవడం, వయసు రీత్యా కూడా ఆలోచించి రిటైర్మెంట్ ప్రకటించాడు. టీమ్ ఇండియాకు 73

మిగతా 2

## తప్పుల నుంచి నేర్చుకోవటమా?



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** ఇంకెనేళ్లు కావాలి రాహుల్? తాజాగా ఆయన బిహార్ రాజధాని పట్నాలో నిర్వహించిన సదస్సులో పాల్గొన్నారు. కొన్నిసార్లు ఎంతో సెన్సెబుల్ గా మాట్లాడే కాంగ్రెస్ కీలక నేత రాహుల్ గాంధీ.. మరికొన్నిసార్లు ఆయన నోటి నుంచి వచ్చే మాటల్ని వింటే.. ఇవన్నీ రాహుల్ గాంధీనేనా మాట్లాడు తుందన్న భావన కలుగుతుంది. అదే పనిగా ఓటమి తలుపు తడుతున్నా.. ఆయన తీరులో మార్పు లేదన్న ఆవేదన కాంగ్రెస్ లోని ఒక వర్గంలో కొట్టొచ్చినట్లుగా కనిపిస్తూ ఉంటుంది. తాజాగా ఆయన బిహార్ రాజధాని పట్నాలో నిర్వహించిన సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా

మిగతా 2

## బొబ్బిలి రాజాకు హుందా పదవి



**బొబ్బిలి, విశ్వంవాయిస్ న్యూస్ :** విజయనగరంలో పూసపాటి రాజులతో పాటు బొబ్బిలి రాజులు కూడా ఎంతో ఫ్యామస్. ఈ రెండు రాజ కుటుంబాలు దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉంటూ వస్తున్నాయి. ప్రజాస్వామ్య శకానికి ముందు అతి పెద్ద సంస్థానాలను పాలించిన చరిత్ర వీరి పూర్వీకులకు ఉంది. రాజు ఎక్కడైనా రాజు అన్నట్లుగానే వీరి దర్జా వైభవం ఉంటూ వస్తోంది. ప్రజాస్వామ్యంలో కూడా ప్రజలు వారిని ఆదరించి పట్టం కడుతూ ఉంటారు. పూసపాటి వారి వంశంలో అనేక మంది పదవులు అందుకున్నారు. సీనియర్ నేత కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు అయితే రాజకీయంగా కొంత

మిగతా 2

## పవన్ కళ్యాణ్ కుమారుడికి గాయాలు



**సింగపూర్ :** సింగపూర్‌లోని ఒక వంట పాఠశాలలో అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ దుర్ఘటన రివర్ వ్యాలీ రోడ్డులో ఉన్న ఒక షాప్‌హౌస్‌లో జరిగింది. షాప్‌హౌస్ యొక్క రెండు, మూడు అంతస్తులలో మంటలు వ్యాపించాయి. ఈ షాప్‌హౌస్ ప్రాంగణంలోనే "టమోటో కుకింగ్ స్కూల్" అనే వంటల పాఠశాల ఉంది. సింగపూర్ సివిల్ డిఫెన్స్ ఫోర్స్ (ఎస్‌సీడీఎఫ్) తెలిపిన వివరాల ప్రకారం... ఉదయం 9.45 గంటలకు 278 రివర్ వ్యాలీ రోడ్‌లో అగ్ని ప్రమాదం జరిగినట్లు సమాచారం అందింది. అగ్నిమాపక సిబ్బంది మూడు వాటర్ జెట్‌లను ఉపయోగించి దాదాపు 30 నిమిషాల్లో మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ప్రమాదం కారణంగా ప్రభావిత షాప్‌హౌస్‌తో పాటు సమీపంలోని ప్రాంతాల నుండి దాదాపు 80 మందిని సురక్షితంగా ఖాళీ చేయించారు. ప్రమాదం నుండి చిన్నారులను రక్షించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ ప్రమాదానికి గల కారణాలపై ప్రస్తుతం దర్యాప్తు జరుగుతోంది. టమోటో కుకింగ్ స్కూల్ అనేది 2020లో న్యూటన్‌షో క్యాంపుల యజమానులు ప్రారంభించిన సింగపూర్ సంస్థ. ఈ పాఠశాల ముఖ్యంగా పిల్లలకు ఆధునిక జీవిత నైపుణ్యాలను అందించాలనే లక్ష్యంతో స్థాపించబడింది. ఇక్కడ పిల్లలకు ఆహారం తయారు చేయడానికి ఉపయోగించే

మిగతా 2

# సొమ్ము కేంద్రానికి.. క్రెడిట్ చంద్రబాబుది?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**

అప్పుల కుప్పగా మారిన రాష్ట్రాన్ని గట్టెక్కించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అనుసరిస్తున్న వ్యూహం ప్రశంసలు అందుకుంటోంది. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యూహం రాజకీయంగా ఆసక్తి రేపుతోంది. తాను అధికారంలోకి వచ్చిన తర్వాత ఖజానా ఖాళీగా ఉందని చెబుతున్న సీఎం.. రాష్ట్రాభివృద్ధి కోసం సహకరించాల్సిందిగా కేంద్రాన్ని కోరుతున్నారు. తాను అనుకున్న పథకాలకు కేంద్ర నుంచి నిధులు తెచ్చేలా పక్కా వ్యూహం అమలు చేస్తున్నారు. ఈ క్రమంలో గతంలో వలే కేంద్రంతో పేచీలకు వెళ్లకుండా సాఫ్ట్ గా తన పని పూర్తి చేయించుకుంటున్నారు. తాజాగా అమరావతిలో మెడి సిటీ కోసం కేంద్రంతో పెట్టుబడి పెట్టిస్తున్న సీఎం ప్లాన్ మరోమారు చర్చనీయాంశమవుతోంది. అప్పుల కుప్పగా మారిన రాష్ట్రాన్ని గట్టెక్కించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అనుసరిస్తున్న వ్యూహం ప్రశంసలు అందుకుంటోంది. నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన చంద్రబాబుపై జనం భారీ ఆశలే పెట్టుకున్నారు. సంక్షేమ పథకాలతోపాటు రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తారని చంద్రబాబుకు జనం పట్టం కట్టారనేది అందరికీ తెలిసిందే. అయితే సంక్షేమమైనా.. అభివృద్ధి అయినా డబ్బుతో ముడిపడని అంశమే కావడంతో జనం ఆశలను సాకారం చేయడం సీఎం చంద్రబాబుకు సవాల్ గా మారిందని చెబుతున్నారు. అయితే ఈ సమస్య నుంచి చంద్రబాబు తెలివిగా బయటపడుతుండటమే ఇప్పుడు చర్చకు తావిస్తోంది. రాష్ట్ర విభజన సమయంలో బీజేపీతో పొత్తు పెట్టుకున్న చంద్రబాబు.. విభజన హామీల్లో ప్రధానమైన ప్రత్యేక హోదాను సాధించలేకపోయారనే విమర్శలు ఎదుర్కొన్నారు. ఈ కారణంగానే 2014లో బీజేపీతో దోస్తీ కట్టిన చంద్రబాబు 2018లో కటీఫ్ చెప్పేశారు. మళ్లీ అనుకోని కారణాలు, అనూహ్య పరిణామాలతో 2024 ఎన్నికలకు ముందు టీడీపీ–బీజేపీ జోడి కట్టారు. అయితే ఈ సారి చంద్రబాబు నయా ప్లాన్ అమలు చేస్తూ గతంలో వచ్చిన విమర్శలను అధిగమిస్తున్నారని అంటున్నారు. రాజధాని అమరావతికి రూ.15 వేల కోట్లు ప్రపంచ బ్యాంకు

మిగతా 2

## జగన్ 2.0 ఓదార్పు యాత్ర



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**

ఓదార్పుకూ ఒక యాత్ర ఉంటుందని దానికి కూడా ఎంతో పవర్ ఉంటుందని నిరూపించిన వారు వైఎస్ జగన్. జగన్ ని జనాలకి కనెక్ట్ చేసినదే ఓదార్పు యాత్ర. అలాగే కాంగ్రెస్ నుంచి వేరు చేసినది కూడా అదే ఓదార్పు యాత్ర. ఈ యాత్ర నుంచే జగన్ రాజకీయంగా ఎదిగారు. ఆయన ప్రతీ కుటుంబం వద్దకు వెళ్ళి వారి ఇంటి మనిషిగా వ్యవహరిస్తూ నేల మీద కూర్చుని మాట్లాడుతూ వారు ఏమి పెడితే అది తింటూ జనం మనిషిగా మారిపోయారు. జగన్ మావాడు అని ఏపీ జనం అలా గుండెల్లో పెట్టుకున్నారు. అది జగన్ పాలిటిక్స్ కి టర్నింగ్ పాయింట్ గా మారింది. మళ్ళీ చాలా కాలానికి అలాంటి దృశ్యం ఒకటి ఆవిష్కృతమైంది. అనంతపురం జిల్లా రాప్తాడులో జగన్ పర్యటించి వైసీపీ నేత అయిన లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన నేల మీద కూర్చుని వారు చెప్పేది శ్రద్ధగా విన్నారు. వారితో సొంత మనిషిగా వ్యవహరించి అన్నీ పంచుకున్నారు. వారికి అండగా ఉంటానని చెప్పారు. దాంతో వారంతా హ్యాపీగా ఫీల్ అయ్యారు. నాయకుడి నుంచి ఇది కదా కావాల్సింది అని వైసీపీ కార్యకర్తలు కూడా ఎంతో సంతోషిస్తున్నారు. ఇక బయటకు వచ్చి మీడియా ముందు మాట్లాడిన జగన్ కూటమి ప్రభుత్వం మీద ఒక రేంజిలో ఫైర్ అయ్యారు. దాంతో చాలా కాలం తరువాత

మిగతా 2

## చావు ఇంటికొచ్చి జేజేలా..?

### జగన్‌పై రెచ్చిపోయిన పరిటాల సునీత



**రాప్తాడు, విశ్వంవాయిస్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పర్యటన రాజకీయ వేడి రాజేసింది. ఇప్పటికే మంచి కాకమీదున్న రాప్తాడు రాజకీయం జగన్ పర్యటనతో మరింత హీటెక్కింది. హత్యకు గురైన వైసీపీ కార్యకర్త లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించడానికి వచ్చిన వైసీపీ అధినేత జేజేలు కొట్టించుకోవడంపై సిట్టింగ్ ఎమ్మెల్యే పరిటాల

మిగతా 2

## త్వరలో భారీ కుంభకోణం

### రేవంత్-బీజేపీపై కేటీఆర్ బిగ్ బాంబ్




**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో మరోసారి వేడి రాజుకుంది. భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ చేసిన సంచలన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో కలకలం రేపుతున్నాయి. త్వరలోనే ఒక భారీ భూకుంభకోణాన్ని బయటపెడతానని ఆయన ప్రకటించారు. ఈ కుంభకోణం కేవలం 400 ఎకరాలకు పరిమితం కాదని, దీని వెనుక

మిగతా 2

## సోషల్ మీడియా చెలగాటం

### రేవంత్ సర్కారుకు ప్రాణ సంకటం



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :**

తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై సోషల్ మీడియా అటాక్ తీవ్ర తలనొప్పిగా మారింది. 15 నెలల క్రితం వరకు సోషల్ మీడియా వాడకంలో ఆరితేరిన రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఆ అస్త్రాన్ని కోల్డ్ స్టోరేజిలో పెట్టడంతో ప్రత్యర్థులకు అడ్డంగా దొరికిపోతున్నారని టాక్ వినిపిస్తోంది. ముఖ్యంగా బీఆర్ఎస్ సోషల్ సైనికుల అటాక్ తో కాంగ్రెస్ ప్రభుత్వం విలవిల్లాడిపోతోంది. దీనికి ప్రత్యక్ష ఉదాహకరణ కంచ గచ్చిబౌలి భూ వివాదమే అంటున్నారు. కంచ గచ్చిబౌలిలో బుల్డోజర్ తో కూల్చివేతలు అంటూ ఏఐ జనరేటెడ్ ఫొటోలు పెద్ద ఎత్తున ప్రచారంలోకి రావడం, సుప్రీంకోర్టు కూడా సుమోటాగా స్పందించడం

మిగతా 2

### విశాఖ నగర పోలీసు శాఖకు డ్రోన్ బహుకరణ చేసిన

## వరుణ్ గ్రూప్ సంస్థ




**విశాఖపట్నం, విశ్వంవాయిస్ న్యూస్ :** వరుణ్ గ్రూప్ సంస్థ విశాఖ నగర పోలీసు శాఖకు అధునాతన డ్రోన్ ను నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్., చేతుల మీదుగా అందజేయడం జరిగింది

**సదరు అధునాతన డ్రోన్‌లో అందుబాటులో ఉన్న సౌకర్యాలు :**

- హెచ్చరికలు సూచనలు జారీ కోసం లౌడ్ స్పీకర్.
- డే విజన్ కెమెరా 10x ఆప్టికల్ జూమ్, 112x డిజిటల్ జూమ్.
- నైట్ విజన్ కెమెరా 10x ఆప్టికల్ జూమ్, 112x డిజిటల్ జూమ్.
- 45 నిమిషాల కంటే ఎక్కువ ఎగిరే సమయం.
- స్పేర్ బ్యాటరీలు– 3.
- ఎగిరే పరిధి 5 కి.మీ.
- DRI - డిటెక్షన్ రికగ్నిషన్ మరియు ఐడెంటిఫికేషన్.
- డే & నైట్ విజన్ సెన్సార్లతో RTH(రిటర్న్ టూ హోం).
- లైవ్ స్ట్రీమింగ్ కనెక్టివిటీ
- సెర్చ్ లైట్

మిగతా 2

(మొదటిపేజీ తరువాయి)

## బీజేపీలోకి టీమ్ ఇండియా మాజీ క్రికెటర్

వన్డేలు ఆడడం అంటే పర్వాలేదు అనే అనుకోవాలి. అలాగే 9 టి20ల్లోనూ ప్రాతినిధ్యం వహించాడు అతడు. ఈ నేపథ్యంలోనే లిమిటెడ్ ఓవర్ల క్రికెట్ లో ఉపయుక్తమైన బౌలర్ గానూ బంతిని అందుకున్నాడు. కొన్ని మ్యాచ్ లలో బౌలింగ్ తోనూ గెలిపించాడు. ఇదంతా కేదార్ జాదవ్ గురించి. తాజాగా అతడు రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చాడు. బీజేపీ సభ్యత్వం తీసుకున్నాడు. మహారాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు చంద్రశేఖర్ బవాంకులే సమక్షంలో కాషాయ పార్టీ కండువా కప్పుకొన్నాడు జాదవ్. కేదార్ స్వంత రాష్ట్రం మహారాష్ట్ర. ఐపీఎల్ లో కొచ్చి టస్కర్స్, చెన్నై సూపర్ కింగ్స్, ఢిల్లీ డేర్ డెవిల్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు, సన్ రైజర్స్ హైదరాబాద్ జట్లకు కేదార్ జాదవ్ ప్రాతినిధ్యం వహించాడు. 2014లో అంతర్జాతీయ వన్డేల్లో అరంగేట్రం చేసిన జాదవ్ 1,389 పరుగులు చేశాడు. 27 వికెట్లు కూడా పడగొట్టాడు. 2015లో టి20ల్లోకి అడుగుపెట్టి 9 మ్యాచ్ లలో 122 పరుగులు సాధించాడు. మంచి మిడిలార్డర్ బ్యాటర్. 2008లో దేశవాళీ క్రికెట్లోకి వచ్చాడు. 2023 వరకు ప్రొఫెషనల్ క్రికెట్ ఆడాడు. 40 ఏళ్ల జాదవ్ మహారాష్ట్రకు చెందినవాడు. ఆ రాష్ట్రంలో అధికార పార్టీ అయిన బీజేపీలో చేరిన అతడు మున్ముందు ఎంత దూరం వెళ్తాడో చూడాలి.

## తప్పుల నుంచి నేర్చుకోవటమా?

ఆయన చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. బిహార్ లో కాంగ్రెస్ చేయాల్సినంతగా చేయలేదని.. పార్టీ తరఫున ఆ విషయాన్ని అంగీకరిస్తున్న తొలి వ్యక్తిని తానేనని పేర్కొన్నారు. తాము చేసిన తప్పుల నుంచి నేర్చుకుంటున్నామని.. ఆర్జేడీ.. వామపక్షాలతో కలిసి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అణగారిన వర్గాల కోసం శ్రమిస్తామని వ్యాఖ్యానించారు. బిహార్ లో కొత్తగా ఏర్పాటు చేసిన మూడింట రెండొంతుల జిల్లా కాంగ్రెస్ కమిటీలకు అణగారిన వర్గాల నాయకులే నాయకత్వం వహిస్తున్న సంగతి గుర్తు చేశారు. ఈ వ్యాఖ్యల్ని చూసినప్పుడు రాహుల్ నిజాయితీగా మాట్లాడుతున్నట్లుగా కనిపిస్తుంది కానీ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో జరుగుతున్న తప్పులు గుర్తుకు రాకమానదు. అధికారంలో ఉన్నప్పుడు తప్పులు చేయటం ఎందుకు? ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వాటి గురించి చెప్పుకోవటం ఎందుకు? అలాంటి తప్పులు అధికారంలో ఉన్నప్పుడే జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటే.. ఇలా తప్పులు ఒప్పుకోవాల్సిన అవసరం ఉండదు కదా? ఇప్పటికైనా.. తన తీరును రాహుల్ మార్చుకుంటారా? ఆ ఆలోచన ఆయనలో ఉందంటారా?

## బొబ్బిలి రాజాకు హుందా పదవి

రెస్ట్ పాటిస్తున్నారు. తన వారసురాలిగా కుమార్తెని తెచ్చారు. అతిది గజపతిరాజు విజయనగరం సీటు నుంచి ఎమ్మెల్యేగా ఉంటున్నారు. ఇక బొబ్బిలి వంశంలో ఇద్దరు అన్నదమ్ములు రాజకీయంగా రాణిస్తున్నారు. సుజయ క్రిష్ణ రంగారావు ఎమ్మెల్యేగా మంత్రిగా పనిచేశారు. ఇపుడు తమ్ముడు బేబీ నాయన బొబ్బిలి ఎమ్మెల్యేగా ఉన్నారు. అయితే సుజయ క్రిష్ణ రంగారావుకి కూటమి ప్రభుత్వం అటవీ అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ గా నామినేటెడ్ పదవిని ఇచ్చి గౌరవించింది. అది కాకుండా ఇపుడు మరో హుందా అయిన పదవి ఆయనను వరించింది. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆయనను అసోసియేషన్ గవర్నింగ్ బాడీ చైర్మన్ గా ఆయనను ఎన్నుకున్నారు. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో త్వరలో జరగనున్న ఆంధ్రా ప్రీమియం లీగ్ 2025 నిర్వహణ బాధ్యతలను చైర్మన్ హెూదాలో సుజయ క్రిష్ణ రంగారావు నిర్వహించనున్నారు. ఎంతో కీలకమైన ప్రతిష్టాత్మకమైన ఈ చైర్మన్ పదవిని అందుకున్న సుజయక్రిష్ణను పలు క్రికెట్ సంఘాలతో పాటు క్రికెట్ అభిమానులు క్రీడాభిమానులు అభినందిస్తున్నారు. బొబ్బిలి రాజా వారికి హుందా అయిన పదవి దక్కింది అని వారు సంతోషం వ్యక్తం చేస్తున్నారు ఈ పదవిలో ఆయన నిండుగా రాణించాలని కోరుకుంటున్నారు. ఇదిలా ఉంటే విజయనగరం జిల్లా రాజకీయాల్లో బొబ్బిలి రాజులకు ప్రత్యేక స్థానం ఉంది. అందువల్లనే కూటమి ప్రభుత్వం ఆయనను తగిన విధంగా గౌరవిస్తోంది అని అంటున్నారు. గత ఎన్నికల్లో పోటీ చేసే విషయంలో ఆయన ఆసక్తులు ఏమైనా టికెట్ దక్కలేదని ప్రచారం సాగింది. అయితే ఫిఫ్టీ ప్లస్ లో ఉన్న సుజయ క్రిష్ణ జిల్లాలో భవిష్యత్తు నాయకుడిగా బలమైన నేతగా ఉంటారు అన్న ఆలోచనలతో కూటమి పెద్దలు ఉన్నారు. దానికి తగినట్లుగానే ఆయనకు ఈ కీలక పదవులు వరిస్తున్నాయని అంటున్నారు.

## కుమారుడికి గాయాలు

వివిధ వంటగది ఉపకరణాలను ఎలా ఉపయోగించాలి, కూరగాయలు కట్ చేయడం, బేక్ చేయడం, వేయించడం, ఆహారాన్ని నిల్వ చేయడం, వడ్డించడం , ఆహార తయారీలోని ఇతర ముఖ్యమైన అంశాలను నేర్పిస్తారు. ఈ పాఠశాలలో పిల్లలు కేవలం పిజ్జా లేదా కప్‌కేక్‌లు మాత్రమే కాకుండా అనేక రకాల వంటకాలను తయారు చేయడం నేర్చుకుంటారు. వంట నేర్పించడం అనేది కేవలం భోజనం తయారు చేయడమే కాకుండా ఒక విలువైన , ఆచరణాత్మక నైపుణ్యం అని పాఠశాల విశ్వసిస్తుంది. ప్రస్తుతం టమోటో స్కూల్ ఈస్టర్ కుకింగ్ క్యాంప్‌ను నిర్వహిస్తోంది. మార్చి 3, 2025 నుండి మే 16 వరకు జరిగే ఈ కార్యక్రమంలో 6 నుండి 12 సంవత్సరాల వయస్సు గల పిల్లలు పాల్గొంటారు. ఈ క్యాంపు 278 రివర్ వ్యాలీ రోడ్‌లోని ప్రధాన క్యాంపస్‌తో పాటు ఈస్ట్, వెస్ట్ , నోవెనా వంటి ఇతర అనుకూలమైన ప్రదేశాలలో కూడా జరుగుతోంది. ఈ పాఠశాలలో వారానికి ఐదు రోజులు (సోమవారం నుండి శుక్రవారం వరకు) ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు తరగతులు జరుగుతాయి. పిల్లలకు భోజనం , రెండు సార్లు స్నాక్స్ అందిస్తారు. అలాగే, వారికి ఆప్రాన్, టోపీ , వాటర్ బాటిల్‌తో పాటు వంట టోపీ కూడా ఇస్తారు. ఈ పాఠశాల ఫీజు విషయానికి వస్తే, వారానికి 685 సింగపూర్ డాలర్లు (సుమారు రూ. 43,700) , హాఫ్ వీక్ లేదా హాఫ్ డేకు 400 సింగపూర్ డాలర్లు (సుమారు రూ. 25,500)గా ఉంది. బస్సు సౌకర్యం మాత్రం అదనంగా చెల్లించుకోవాల్సి ఉంటుంది. ఈ అగ్ని ప్రమాదంలో 15 మంది విద్యార్థులు , నలుగురు పెద్దలు గాయపడ్డారు. అయితే, ఈ ప్రమాదంలో ఒక చిన్నారి మృతిచెందినట్టు తెలిసింది.. ఈ ప్రమాదంలో మొత్తం 19 మందికి గాయాలయ్యాయని తెలుస్తోంది. పవన్ కళ్యాణ్ కుమారుడికి గాయాలు తగిలినట్లు సమాచారం.. ఇతడిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పాఠశాల అధిక ఫీజుల గురించి కథనంలో ప్రత్యేకంగా ప్రస్తావించనప్పటికీ, వారానికి సుమారు 43 వేల రూపాయల ఫీజుతో పిల్లలకు విలువైన వంట నైపుణ్యాలను నేర్పిస్తారని తెలుస్తోంది.

పెద్ద కుమారుడి బర్త్ డే రోజే చిన్న కుమారుడికి ఇలాంటి పరిస్థితి.. పవన్ ఆవేదన

సింగపూర్‌లోని ఒక పాఠశాలలో జరిగిన అగ్ని ప్రమాదంలో తన చిన్న కుమారుడు మార్క్ శంకర్ గాయపడటంపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంగళవారం మీడియాతో మాట్లాడారు. అరకులో పర్యటిస్తున్న సమయంలో తనకు ఈ విషయం తెలిసిందని ఆయన తెలిపారు. సమ్మర్ క్యాంప్‌నకు వెళ్లిన తన కుమారుడు అక్కడ జరిగిన అగ్ని ప్రమాదంలో గాయపడ్డాడని పవన్ కళ్యాణ్ విచారం వ్యక్తం చేశారు. “అరకు పర్యటనలో ఉండగా మార్క్‌శంకర్‌కు గాయాలైనట్లు ఫోన్ వచ్చింది. సమ్మర్‌క్యాంప్‌లో అగ్నిప్రమాదం జరిగి నా కుమారుడి చేతులు, కాళ్లకు గాయాలయ్యాయి. ఊపిరితిత్తుల్లోకి పొగ చేరింది. సుమారు 30మంది చిన్నారులు సమ్మర్‌క్యాంప్‌లో ఉన్నప్పుడు ఈ ఘటన జరిగింది” అని ఆయన వివరించారు. ప్రారంభంలో ఈ ప్రమాదం చిన్నదే అని భావించినప్పటికీ, తరువాత దాని తీవ్రత తెలిసిందని పవన్ కళ్యాణ్ అన్నారు. తన పెద్ద కుమారుడు అకీరా పుట్టినరోజే తన రెండో కుమారుడికి ఇలా జరగడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం రాత్రి 9.30 గంటలకు సింగపూర్‌కు బయలుదేరుతున్నట్లు ఆయన తెలిపారు. పొగ పీల్చడం వల్ల దీర్ఘకాలంలో ఆరోగ్యంపై ప్రభావం ఉండవచ్చని ఆయన ఆందోళన చెందారు. ఈ ఘటన గురించి తెలుసుకున్న వెంటనే అనేక మంది సహాయం చేయడానికి ముందుకు వచ్చారని పవన్ కళ్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు. “ఈ సమయంలో నాకు అండగా నిలిచిన అందరికీ ధన్యవాదాలు. నా కుమారుడి ఆరోగ్యంపై ఆరా తీసిన ప్రధాని నరేంద్ర మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి లోకేశ్‌తో పాటు స్పందించిన అందరికీ కృతజ్ఞతలు” అని ఆయన పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ త్వరలో సింగపూర్ చేరుకుని తన కుమారుడి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంటారని భావిస్తున్నారు. మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని అభిమానులు , శ్రేయోభిలాషులు ఆకాంక్షిస్తున్నారు. పవన్ కళ్యాణ్ తన చిన్న కుమారుడికి మెరుగైన వైద్యం అందించేందుకు మరికాసేపట్లో సింగపూర్‌కు బయలుదేరనున్నారు. పవన్ కళ్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో గాయపడగా, ప్రస్తుతం సింగపూర్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కుమారుడికి అత్యుత్తమ వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో పవన్ కళ్యాణ్ నిరంతరం ప్రయత్నిస్తున్నారు. ఈ సమయంలో పవన్ కళ్యాణ్‌కు తోడుగా ఉండేందుకు అన్నయ్య మెగాస్టార్ చిరంజీవి- ఆయన భార్య కూడా సింగపూర్‌కు వెళు తున్నారు. వారి ప్రయాణం మరికొద్ది గంటల్లో ప్రారంభం కానుంది.

## క్రెడిట్ చంద్రబాబుది?

రుణం సాధించడంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా జల జీవన్ మిషన్ పథకం అమలు చేసేందుకు ముగిసిన గడువు పొడిగించడం వరకు చంద్రబాబు కేంద్రంతో చర్చలు జరిపి భారం మొత్తం ఎన్డీఏ ప్రభుత్వంపై మోపారంటున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడం రాష్ట్రానికి తలకుమించిన భారంగా చెబుతున్నారు. అంతేకాకుండా ఇతర అభివృద్ధి పనులకు నిధుల సాధన కూడా కత్తిమీద సాముగానే చెబుతున్నారు. చివరికి రాష్ట్రం ఎప్పటి నుంచో అమలుచేస్తున్న ఆరోగ్యశ్రీ కూడా బకాయిల కొండలా మారిపోవడంతో చంద్రబాబు పూర్తిగా కేంద్రంపై ఆధారపడే ప్లాన్ కు పదును పెట్టారంటున్నారు. పోలవరం జాతీయ ప్రాజెక్టు కనుక కేంద్రమే నిధులు సర్దుబాటు చేస్తున్నా, సకాలంలో నిధుల విడుదలయ్యేలా చూసుకోవడంతోపాటు ఇతర పథకాలకు కేంద్రం నుంచి గరిష్ఠ మొత్తం తీసుకోవడమే వ్యూహంగా చంద్రబాబు ప్లాన్ చేస్తున్నారని అంటున్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం, పీఎం సూర్య ఘర్ బిజిలీ మఫ్త్ యోజన వంటి పథకాలతోపాటు పీఎం హౌసింగు స్కీం, జలజీవన్ మిషన్, స్త్రీ శక్తి, నైపుణ్యాభివృద్ధి వంటివాటికి వంద శాతం కేంద్రమే ఖర్చు భరించేలా చంద్రబాబు చర్యలు తీసుకున్నారు. దీంతో డబ్బు కేంద్ర ప్రభుత్వం ద్వారా సమకూర్చుకుని ఆ క్రెడిట్ తన ఖాతాలో వేసుకుంటున్నారని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

## జగన్ 2.0 ఓదార్పు యాత్ర

ఫైర్ బ్రాండ్ జగన్ ని చూశామని క్యాడర్ అంటున్నారు. ఇక రాప్తాడు టూర్ ఆరంభం మాత్రమేనని కూటమి చేతిలో ఇబ్బందులు పడుతున్న వారు, కేసులతో అవస్థలు పడుతున్న వారికి జగన్ అండగా ఉంటారని అంటున్నారు. దాంతో జగన్ రానున్న రోజులలో కార్యకర్తల ఇంటికి ఓదార్పు యాత్రలు చేస్తారా అన్న చర్చ సాగుతోంది. ఇప్పటికి పుష్కర కాలం క్రితం జగన్ చేసిన ఓదార్పు యాత్ర తన తండ్రి వైఎస్సార్ మరణాన్ని తట్టుకోలేక గుండె ఆగిన వారు చనిపోయిన వారిని పరామర్శించారు. అలా జనం వద్దకు వెళ్ళారు. ఇపుడు కార్యకర్తల వద్దకు జగన్ పరామర్శలకు వెళ్తారా అన్న కొత్త చర్చ సాగుతోంది జగన్ జనాల్లోకి రావాలని అనుకుంటున్నారు. అయితే ఇపుడే ప్రజా సమస్యల మీద రోడ్లెక్కి నిరసనలు చేపట్టడం అంటే తొందరపాటే అవుతుందని అంటున్నారు. దాంతో తమ సొంత పార్టీ క్యాడర్ ని నేనున్నాను అని ధైర్యం చెప్పడానికి వెళ్తే బాగుంటుంది అన్న సూచనలు వస్తున్నాయి. జగన్ సైతం ప్రతీ నియోజకవర్గానికి రెండు మూడు రోజులు కేటాయిస్తాను అని గతంలో చెప్పారు. క్యాడర్ తోనే మీటింగులు పెడతాను అని అన్నారు. ఇదే సందర్భంలో అధికార పార్టీ వల్ల ఇబ్బందులు పడిన వారిని సైతం ఆయన పరామర్శిస్తారని అంటున్నారు. మొత్తం మీద జగన్ మార్క్ ఓదార్పు యాత్ర-20 తొందరలోనే స్టార్ట్ అవుతుందా అంటే పార్టీ వర్గాలు మాత్రం ఆశాభావంతో ఉన్నాయని అంటున్నారు.

## చావు ఇంటికొచ్చి జేజేలా..?

సునీత ఫైర్ అవుతున్నారు. మాజీ సీఎం జగన్ చావు పరామర్శకు వచ్చారా? ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారా? అంటూ ఘాటు పడిన సునీత, చావు ఇంట జేజేలు కొట్టించుకోవడమేంటి అంటూ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. నీ చుట్టూ ఉన్న వాళ్లుఆ కుటుంబాన్ని చూసి నవ్వుతున్నారు. నువ్వూ నవ్వుతున్నావో.. ఏడుస్తున్నావో అర్థం కావడం లేదంటూ సునీత సెటైర్లు వేయడం వైరల్ అవుతోంది. రాప్తాడు నియోజకవర్గంలోని రామగిరి మండలం పాపిరెడ్డిపల్లెలో మంగళవారం మాజీ సీఎం జగన్ పర్యటించారు. ఈ పర్యటనకు ముందు నుంచి స్థానికంగా టీడీపీ, వైసీపీ మధ్య డైలాగ్ వార్ నడుస్తున్న విషయం తెలిసిందే. వైసీపీ కార్యకర్త హత్య తర్వాత.. ఎమ్మెల్యే పరిటాల సునీతపై వైసీపీ తీవ్ర విమర్శలు చేసింది. అయితే వైసీపీకి కౌంటరుగా తన భర్త, మాజీ మంత్రి పరిటాల రవీంద్ర హత్యతో జగన్ కు సంబంధం ఉందంటూ పరిటాల సునీత ఆరోపించడం పెద్ద చర్చకు దారితీసింది. ఈ క్రమంలోనే మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి సైతం ఎమ్మెల్యే సునీత టార్గెట్ గా విమర్శలు గుప్పించారు. ఇక ఈ హైటెన్షన్ వాతావరణంలోనే రాప్తాడులో అడుగుపెట్టిన మాజీ సీఎం జగన్.. ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. జగన్ ఆరోపణలకు కౌంటరుగా మాట్లాడిన ఎమ్మెల్యే సునీత తాను తలుచుకుంటే మాజీ సీఎం జగన్ రాప్తాడులో అడుగు పెట్టేలేరంటూ హెచ్చరించడం గమనార్హం. తనను తన కుమారుడిని టార్గెట్ చేయడానికే మాజీ సీఎం జగన్ రాప్తాడు పర్యటనకు వచ్చారని ఎమ్మెల్యే సునీత ఆరోపించారు. జగన్ మాట్లాడినవన్నీ అసత్యాలు, మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి రాసిచ్చిన స్క్రిప్టును యథావిధిగా చదివేశామంటూ ఆరోపించారు. పరీక్షల్లో చూసి రాసినట్లు ఎవరో రాసిచ్చింది చదువుతున్న జగన్ ప్రశాంత పల్లెల్లో చిచ్చు పెట్టేలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. పాపిరెడ్డిపల్లెలో అనుకోని సంఘటన జరిగిందని లింగమయ్య హత్యపై వివరణ ఇచ్చిన ఎమ్మెల్యే.. పులివెందుల నియోజకవర్గంలో పోలింగు బూతుల్లో కొడవళ్లు పట్టుకుని చంపుతారని ఆరోపించారు. మీ చిన్నాన్నను చంపితే న్యాయం చేయమని అడిగిన చెల్లికి న్యాయం చేయలేదు. చెల్లికి న్యాయం చేయలేని నువ్వు ఇక్కడికి వచ్చి ఏం చేస్తావంటూ జగన్ ను ప్రశ్నించారు సునీత. తల్లికి, చెల్లికి న్యాయం చేయలేని నువ్వు, లింగమయ్య కుటుంబానికి ఏం న్యాయం చేస్తావంటూ నిలదీశారు. మాజీ సీఎం అయివుండి ఓ ఎస్ఐ గురించి నీచంగా మాట్లాడుతున్నావు. పోలీసుల గుడ్డలు ఊడదీస్తానని చెబుతున్నావు.. జగన్ వ్యాఖ్యలపై జిల్లా ఎస్పీతోపాటు పోలీసు అధికారుల సంఘం స్పందించాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. ఎస్ఐ మాకు ఫోన్ చేయించాడని బైబిల్ పై ప్రమాణం చేసి చెప్పాలంటూ సునీత సవాల్ విసిరారు. మేము భవగద్గీత మీద ప్రమాణం చేస్తామని వ్యాఖ్యానించారు.

## త్వరలో భారీ కుంభకోణం

వేల కోట్ల రూపాయల వ్యవహారం ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, ఈ కుంభకోణంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ)కి చెందిన ఒక ఎంపీ కూడా ఉన్నారని ఆరోపించారు. పేర్లు వెల్లడించకుండానే ఆయన విమర్శలు గుప్పించారు. ఒకరు ఢిల్లీలోని పెద్ద నేతల చెప్పులు మోస్తుంటే, మరొకరు ఢిల్లీకి బ్యాగులు మోస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. రెండు జాతీయ పార్టీలైన బీజేపీ – కాంగ్రెస్ యొక్క జుట్టు కూడా ఢిల్లీలోని నాయకుల చేతుల్లోనే ఉందని ఆయన ఆరోపించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని టార్గెట్ చేస్తూ కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డిని బీజేపీ నాయకత్వం కాపాడుతోందని ఆయన ఆరోపించారు. దేశంలోనే అత్యంత శక్తివంతమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ఆయన పేర్కొన్నారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. బీజేపీ, కాంగ్రెస్ కలిసి రేవంత్ రెడ్డిని బలపరుస్తున్నాయని అన్నారు. రాజకీయ బాంబులు పేలకపోవడంతోనే మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సైలెంట్ అయ్యారని, అమృత్ టెండర్లలో అవినీతి జరిగిందని బీజేపీ నేత మహేశ్వరరెడ్డి కూడా చెప్పారని కేటీఆర్ గుర్తు చేశారు. రేవంత్, రాహుల్ (ఆర్ఆర్) ట్యాక్స్ గురించి ప్రధాని మోదీ స్వయంగా చెప్పినా ఎందుకు చర్యలు తీసుకోలేదని కేటీఆర్ ప్రశ్నించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో హైదరాబాద్ పరిధిలో పోటీ చేసేందుకు తమకు తగిన సంఖ్య లేదని, అందుకే దూరంగా ఉంటున్నామని ఆయన స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఎల్పీజీ ధరలు పెంచి ప్రజల నడ్డి విరుస్తోందని విమర్శించారు. హెచ్‌సీయూ భూముల విషయంలో కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు అంత ఆందోళన ఎందుకని ఆయన నిలదీశారు. రేవంత్ రెడ్డికి బండి సంజయ్ రక్షణ కవచంలా ఉన్నారని కేటీఆర్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం తలుచుకుంటే హెచ్‌సీయూ భూముల అమ్మకం ఆపగలదని ఆయన అన్నారు. జాతీయ పార్టీలను నమ్ముకుంటే తెలంగాణకు నష్టమని ఆయన విమర్శించారు. వరంగల్ సభ ద్వారా ఇదే సందేశాన్ని కేసీఆర్ ప్రజలకు ఇవ్వబోతున్నారని తెలిపారు. హాస్టళ్లు, గురుకులాల్లో సన్న బియ్యం ప్రవేశపెట్టింది కేసీఆరేనని ఆయన గుర్తు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు పెడితే కాంగ్రెస్‌కు ప్రజల్లో ఉన్న ఆదరణ తెలుస్తుందని కేటీఆర్ అన్నారు. నీటి కేటాయింపుల విషయంలో ఏపీ తరఫున వాదించిన ఆదిత్యనాథ్ దాస్‌ను తెలంగాణ అడ్వైజర్‌గా నియమించడం ఏమిటని కేటీఆర్ ప్రశ్నించారు. చంద్రబాబు చెప్పడం వల్లే ఆదిత్యానాథ్ దాస్‌ను నియమించారేమోనని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. తెలంగాణకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తిని రాష్ట్ర ప్రభుత్వం నియమించడం సరికాదని ఆయన అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య నీటి సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గోదావరి, కృష్ణా జలాలను విచ్చలవిడిగా దోచుకుంటున్నారని ఆరోపించారు. కేసీఆర్‌పై ఉన్న ద్వేషంతో కాంగ్రెస్ రైతులను ఇబ్బంది పెడుతోందని ఆయన మండిపడ్డారు. మేడిగడ్డ ఎప్పుడు కూలుతుందా అని కాంగ్రెస్ ఎదురు చూస్తోందని ఆయన విమర్శించారు. వరంగల్‌లో 1200 ఎకరాల్లో బీఆర్ఎస్ ఆవిర్భావ సభ నిర్వహిస్తామని కేటీఆర్ ప్రకటించారు. బీఆర్ఎస్ 25వ సంవత్సరంలోకి అడుగు పెడుతోందని, ఈ ఏడాది పార్టీ నేతలకు పండుగలా ఉంటుందని ఆయన అన్నారు. వరంగల్ సభకు అనుమతి కోసం పోలీసులను అడిగామని, డీజీపీతో మాట్లాడామని తెలిపారు. మూడు వేల బస్సుల కోసం ఆర్టీసీని కోరామని చెప్పారు. ఆదివారం సభ కాబట్టి ఎవరికీ ఇబ్బంది ఉండదని ఆయన అన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్ని జిల్లాల నేతలతో చర్చించారని, ఒక్కో నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించి దిశానిర్దేశం చేశారని కేటీఆర్ తెలిపారు. వరంగల్ సభ తమ పార్టీ చరిత్రలో అతిపెద్ద సమావేశం అవుతుందని ఆయన అన్నారు. మే నెలలో డిజిటల్ సభ్యత్వ నమోదు ప్రారంభిస్తామని, 2025 అక్టోబర్‌లో అధ్యక్ష ఎన్నిక ఉంటుందని ఆయన వెల్లడించారు. మే నుంచి అక్టోబర్ వరకు పార్టీ సభ్యత్వం, కమిటీలపై దృష్టి పెడతామని, నియోజకవర్గాల వారీగా కార్యకర్తలకు శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు. జూన్ లేదా జూలైలో స్థానిక సంస్థల ఎన్నికలు ఉండవచ్చని కేటీఆర్ పేర్కొన్నారు. కేటీఆర్ చేసిన ఈ వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఆయన త్వరలోనే ఏ కుంభకోణాన్ని బయటపెడతారో, అందులో ఎవరెవరు ఉన్నారో అనే విషయాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. రానున్న రోజుల్లో ఈ వ్యవహారం ఎలాంటి మలుపులు తిరుగుతుందో వేచి చూడాల్సి ఉంది.


## సోషల్ మీడియా చెలగాటం

ప్రభుత్వానికి చికాకు తెచ్చింది. దీనిపై సీరియస్ అయిన సీఎం సోషల్ మీడియాను అదుపు చేయాలని నిర్ణయించారంటున్నారు. అయితే 15 నెలల క్రితమే తాను దిగిపోయిన పులిపై మళ్లీ స్వారీ చేయడం అంటే అంత ఈజీనా? అనే ప్రశ్న తలెత్తుతోంది. చాలాకాలంగా తెలంగాణలో సోషల్ మీడియాతో ప్రభుత్వం యుద్ధం చేయాల్సివస్తోంది. ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో ప్రధాన మీడియాకైనా, సోషల్ మీడియాకైనా హైదరాబాదే కేంద్రంగా ఉంటోంది. దీంతో తెలంగాణ ప్రభుత్వం మరింత ఎక్కువ ఇబ్బందులు పడుతోంది. చీమ చిటుక్కుమన్నా హైదరాబాదులో ఉండే సోషల్ మీడియా విస్తృతంగా ప్రచారం చేస్తుండటంతో ప్రభుత్వంపై నెగిటివ్ టాక్ ఎక్కువైపోతోంది. వాస్తవానికి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో సాహసోపేతమైన నిర్ణయాలు అమలు చేయడంతోపాటు ఊహించని విధంగా పథకాలు అమలు చేస్తున్నా, పాజిటివ్ ప్రచారం చేసుకోలేకపోతున్నారు. దీనికి ప్రధాన కారణం సోషల్ మీడియాలో జరుగుతున్న చెబు ప్రచారాన్ని కట్టడి చేయలేకపోవడమే అని అంటున్నారు. ప్రస్తుతం రాజకీయాలు అన్నీ సోషల్ మీడియా వేదికగానే తిరుగుతున్నాయి. ప్రభుత్వమైనా, ప్రతిపక్షమైనా తాము ఏం చేసిన సోషల్ మీడియా ద్వారానే చెప్పుకోవాల్సివస్తోంది. గతంలో ప్రభుత్వం తన పథకాలు చెప్పుకోడానికి ప్రజల వద్దకు వెళ్లడంతోపాటు బహిరంగ సభలు, సమావేశాలు నిర్వహించేది. అదే ప్రతిపక్షమైతే రోడ్డెక్కి పోరాడేది. కానీ ఇప్పుడు ఎవరైనా సోషల్ మీడియాలోనే తమ వాదన వినిపించాల్సివస్తోంది. ఈ వేదికను సమర్థంగా వినియోగించుకున్నవారే ప్రజల ఆదరణ పొందుతున్నారని విశ్లేషణలు ఉన్నాయి. మరోవైపు గత రాజకీయాలకు సోషల్ మీడియా యుగంలోని పాలిటిక్స్కు మధ్య ఉన్న వ్యత్యాసం కూడా ప్రభావం చూపుతుంది. గతంలో నైతిక ప్రమాణాలు, సిద్ధాంతాలు, కట్టుబాట్లు, ఆచారాలు వంటివి పాటించేవారు. కానీ, ఇప్పుడు సోషల్ మీడియాలో అలాంటి పద్ధతులకు ఈసుమంతైనా చోటు ఉండటం లేదు. దీంతో విలువలు పాటించేవారు ఇక్కడ వెనక్కి పోతున్నారంటున్నారు. అలా అని సోషల్ మీడియాలో విర్రవీగిన వారు అడ్రస్ లేకుండా పోతున్నారు. దీనికి ఏపీలోని ఓ పార్టీని ఉదహరిస్తున్నారు. దీంతో సోషల్ మీడియా మేనేజ్మెంట్ అనేది ఓ కళగా మారుతోంది. ఈ విషయంలో తెలంగాణలో అధికార పార్టీ కన్నా ప్రతిపక్షం బలంగా ఉందనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ప్రధాన మీడియా మాదిరిగా సోషల్ మీడియాకు రూల్స్ అంటూ ఏవీ అడ్డు లేకపోవడం కూడా తెలంగాణ ప్రభుత్వానికి ఇబ్బందికరంగా మారుతోందని అంటున్నారు. ప్రభుత్వంపై అపోహలు పెంచడమే టార్గెట్ గా పెట్టుకున్న సోషల్ మీడియాను అడ్డుకోడానికి ప్రభుత్వం కేసులు పెడుతున్నా, వెంటనే బెయిల్ తెచ్చుకుంటున్న వారు మళ్లీ తమ ప్రతాపం చూపుతుండటం, ఈ లోగా జరగాల్సిన నష్టం జరిగిపోతోందని అంటున్నారు. దీంతో రేవంత్ ప్రభుత్వం చేసిన మంచిని చెప్పుకోలేకపోతోందని అంటున్నారు. తాజాగా రాష్ట్రంలో తెల్లకార్డు దారులు అందరికీ సన్నబియ్యం పంపిణీ చేసిన గొప్ప కార్యక్రమంపైనా పెద్దగా ప్రచారం చేసుకోలేకపోయిందని అంటున్నారు. లక్షల మంది పేదలకు ప్రయోజనం దక్కిన ఆ పథకం కన్నా, సోషల్ మీడియా ప్రచారం చేస్తున్న అభూత కల్పనలే పెద్దగా ప్రచారం జరుగుతున్నాయంటున్నారు. ఏదైనా విషయాన్ని సోషల్ మీడియాలో ప్రచారం చేయాలంటే దాన్ని వైరల్ చేయాలని ముందుగా నిర్ణయించుకుంటారు. అలా నిర్ణయించుకున్న అంశం నిజమా, కాదా అనే నిర్ధారణ ఎవరికీ ఉండటం లేదు. దీంతో కాంగ్రెస్ పార్టీ ప్రత్యర్థులు ఈ విషయాన్ని చక్కగా అమలు చేస్తున్నారు. రేవంత్ ప్రమాణం చేసిన వెంటనే ఇక రాష్ట్రంలో కరెంటు ఉండదు అన్న భావనను వ్యాప్తి చేశారు. కరెంటు కోతలు లేకుండా పాలన సాగిస్తున్నా, ఎక్కడో ఓ చోట అవాంతరం ఎదురైతే దాన్నే హైలెట్ చేస్తున్నారు. ఈ విషయంలో ప్రభుత్వ అనుకూల సోషల్ సైన్యం వైఫల్యం ఎక్కువగా కనిపిస్తోందంటున్నారు. ప్రతిపక్షంలో ఉండగా, సీఎం రేవంత్ రెడ్డి రాజకీయ వ్యూహకర్త సునీల్ కనుగలు ద్వారా సోషల్ మీడియాను సమర్థంగా వాడుకునేవారు. కానీ, ఇప్పుడెందుకనో సీఎం తన అమ్ముల పొదిలో అస్త్రాన్ని సరిగా వాడుకోలేకపోతున్నారని అంటున్నారు. అందుకే చేసిన మంచిని చెప్పుకోలేక, చేయని తప్పులకు కూడా మూల్యం చెల్లించుకోవాల్సివస్తోందని అంటున్నారు.

## వరుణ్ గ్రూప్ సంస్థ

ఈ సందర్భముగా నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్., మాట్లాడుతూ వరుణ్ గ్రూప్ సంస్థ యాజమాన్యానికి తమ కృతజ్ఞతలు తెలియజేస్తూ సదరు డ్రోన్‌లను వినియోగిస్తూ ఒక ప్రక్క క్రైమ్ ప్రివెన్షన్ మరో పక్క క్రైమ్ డిటెక్షన్ రెండూ చేయవచ్చని, వి.ఐ.పి బందోబస్తులకు నిఘా పెట్టుటకు వినియోగించవచ్చనీ, నగరంలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్న డ్రోన్ నిఘాతో పూర్తిగా అరికట్టుటకు వినియోగించవచ్చని , డ్రోన్ యొక్క సైరన్ వినియోగిస్తూ వారిని హెచ్చరించవచ్చని, ఇది నగర పోలీసు శాఖకు గొప్ప ఆస్తి అవుతుందని, రాన్నున రోజులలో మరిన్ని డ్రోన్లు నగర పోలీసు శాఖ వినియోగించేలా చర్యలు తీసుకుంటామని, మా లక్ష్యం వైజాగ్ లో ప్రతీ అడుగు, అయితే పోలీసు ఉండాలి లేదా డ్రోన్ ఉండాలనీ, ఆ విధముగా ప్రతీ ప్రాంతం నిఘాలో ఉండి అసాంఘిక చర్యలకు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడమని తెలిపారు. నగర పోలీసు కమిషనర్ గారు ఇప్పటికే 55 మంది పోలీసు సిబ్బందికి డ్రోన్ సాంకేతికత పై ఇండోర్ శిక్షణ, ఎగరవేయుటకు ఔట్ డోర్ నందు నగరంలో గల పలు ప్రాంతాలలో ప్రాక్టికల్ శిక్షణ ఇవ్వడం జరిగినది.

# ఘనంగా వక్కలంక బుల్లియ్య జన్మదిన వేడుకలు



**అంబాజీపేట విశ్వం వాయిస్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు , ఎన్టీఆర్ యువసేన అధ్యక్షులు పుల్లేటికుర్రు గ్రామానికి చెందిన వక్కలంక బుల్లియ్య మంగళవారం ఘనంగా బుల్లియ స్వగృహంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పుల్లేటికుర్రు సర్పంచ్ జల్లి బాలరాజు పాల్గొని ఒక లంక బుల్లియ చేత కేక్ కటింగ్ చేయించారు. అనంతరం ఘనంగా సన్మానం చేశారు. బుల్లియ్య 20 మంది పేదలకు వస్త్రాలు, భోజనం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వీరా రవి , గోద వెంకట్రావు , బాసిన సురేష్ , బట్టు బంగారం , కటకం వెంకట్రావు , పి నాగ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# స్వామివారి రథోత్సవాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యానందరావు



**కొత్తపేట ఆత్రేయపురం విశ్వం వాయిస్ న్యూస్.** కోనసీమ తిరుమల ఆత్రేయపురం మండలం వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి రథోత్సవాన్ని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించారు. కన్నుల విందుగా ఆలయ వీధులలో సాగిన ఈ రథయాత్రకు భక్తులు భారీగా తరలివచ్చారు. రథయాత్రలో భక్తులు పాల్గొని రథాన్ని దర్శించుకున్నారు.


విశ్వం వాయిస్
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎడిషన్

బుధవారం, 9-4-2025
www.viswamvoice.com

3




## మండల పరిధిలో పోలీసు

# చట్టం సెక్షన్ 30 అమలు

**6వ తేదీ నుండి 30వ తేదీ వరకూ నిషేధాజ్ఞలు**
**ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు.. ఎస్సై డి సురేష్ బాబు హెచ్చరిక**



**రామచంద్రాపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** రామచంద్రాపురం పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో ఏప్రిల్ 6వ తేదీ నుండి ఈనెల 30 వరకూ సెక్షన్ 30 అమలులో ఉంటుందని రాయవరం ఎస్సై సురేష్ బాబు తెలిపారు. 30వ తేదీ వరకూ నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని ముందస్తు అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ఊరేగింపులు నిర్వహించకూడదన్నారు. ప్రజాధనానికి నష్టం కలిగించే, చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని పేర్కొన్నారు. మండలంలోని అన్ని ప్రజా సంఘాలు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఈ విషయంలో పోలీసు వారికి సహకరించాలని కోరారు. అనుమతి లేకుండా పైన తెలిపిన చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు,సభలు జరపాలనుకుంటే ముందుగా సబ్ డివిజన్ పోలీస్ అధికారి అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా తీసుకున్న చర్యలకు అందరూ సహకరించాలని ఎస్సై సురేష్ బాబు విజ్ఞప్తి చేశారు.

ఇంతకీ 1861పోలీస్ యాక్ట్ సెక్షన్ 30 అంటే ఏమిటి?

1861 పోలీస్ యాక్ట్?లోని సెక్షన్ 30 ప్రకారం నగరంలో పోలీసులు ఆంక్షలు విధించవచ్చు. ఈ సెక్షన్ అమల్లో ఉన్న సమయంలో శాంతిభద్రతలను పరిగణలోకి తీసుకుని బహిరంగ సభలు. ర్యాలీలకు అనుమతి ఇచ్చే అధికారం పోలీసులకు ఉంటుంది, ఇందులో భాగంగా పోలీసు ఉన్నతాధికారులు తమ పరిధిలోని కొన్ని నిర్దిష్ట ప్రదేశాల్లో సమావేశాలు, ర్యాలీలు నిర్వహించకుండా కట్టడి చేయవచ్చు ఆ కార్యక్రమాలు ఏయే ప్రాంతాల వరకు పరిమితం కావాలన్న దానిపైనా రూట్ మ్యాప్ విడుదల చేసే అధికారం పోలీసులకు ఉంటుంది. సభలు, సమావేశాలు, ర్యాలీల వల్ల శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందని భావించిన సందర్భాల్లోనే సెక్షన్ 30ని పోలీసులు ప్రయోగిస్తారు. నిషేధాజ్ఞలున్న ప్రాంతాల్లో డీజే సౌండ్స్ తో ఊరేగింపులపైనా బ్యాన్ ఉంటుంది. వీటిని ఉల్లంఘించే వారిపై మెట్రోపాలిటన్ సిటీ పోలీస్ యాక్ట్ లోని 2016 ఐపీసీ 188, యూ/ఎస్76 సెక్షన్ కింద కేసులు నమోదు చేస్తారు.

## వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

# రథోత్సవం రమణీయం

**అధిక సంఖ్యలో భక్తులు**







**కొత్తపేట ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్** కోనసీమ తిరుమల వాడపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ భూ సమేత శ్రీవేంకటేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవాలు నుండి ది.13-04-2025 ఆదివారం వరకు అత్యంత వైభవంగా జరుగును మంగళవారం కార్యక్రామములు ప్రధాన హెూమములు, నిత్య బలిహారణ, మధ్యాహ్నం ఎదురుకోలోత్సవం రథోత్సవం రాత్రి కళ్యాణోత్సవం లో భాగంగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనము, పాద ప్రక్షాళన,వస్త్ర సమర్పణ, గోదానం, మధు ప్రాశన, లగ్నాష్టకములు, సుముహూర్తం, కన్యాదానం, మాంగళ్య ధారణ,యజ్ఞోపవీత ధారణ,తలంబ్రాలు,బ్రహ్మ ముడి, మాలా పరివర్తనం, మహదశీర్వచనం,నీరాజన మంత్రపుష్ప ములు, తీర్థ ప్రసాద వితరణ, మొదలగు కార్యక్రమములు అత్యంత వైభవోపేతంగా జరిగినవి 9 వ తేదీన పొన్న వాహన సేవ,10 వ తేదీన సదస్యం, మహాదాశీర్వచనము, 11వ తేదీన తెప్పోత్సవం,12 వ తేదీన చక్రస్నానం,13 వ తేదీన శ్రీ పుష్పోత్సవం కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ డిప్యూటీ కమిషనర్ మరియు కార్య నిర్వహణ అధికారి తెలియజేశారు.

## జగన్మోహిని కేశవ స్వామి వారి

# దివ్య కళ్యాణ మహోత్సవము





**కొత్తపేట ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ గోపాల స్వామి వారి దేవస్థానంనందు జగన్మోహిని కేశవ స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవము 13 వ తేదివరకు అత్యంత వైభవంగా జరుగును ఈ రోజు అర్చన, తులసిపూజ,అమ్మవార్లకు కుంకుమార్చన ఉదయం మరియు సాయంత్రం నిత్య ఉపాసన,బలిహరణ,నీరాజన మంత్రపుష్పములు జరిగినవి కరుటూరి వేంకట శ్రీనివాసరావు, అంకంపాలెం అన్నమయ్య స్వరార్చన జరుగుచున్నవి తీర్థ ప్రసాదములు స్వీకరించి భక్తులు కార్యక్రమమును జయప్రదం చేశారని కార్యనిర్వాహణాధికారి తెలియజేశారు.

## జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో

## 12వ తేదీ ప్రభుత్వ బాలికల జూనియర్

# కళాశాల నందు జాబ్ మేళా





**అమలాపురం, జిల్లా ప్రతినిధి, విశ్వం వాయిస్ న్యూస్**

ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభి వృద్ధి సంస్థ సౌజన్యంతో జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీ శనివారం ఉదయం 10 గంటల నుండి స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల నందు స్థానిక శాసనసభ్యులు అయితా బత్తుల ఆనందరావు జాబ్ మేళా ను ప్రారంభి స్తారు. సుమారు 12 కంపెనీలకు చెందిన మానవ వనరుల రిసోర్స్ పర్సన్స్ ద్వారా నిరుద్యో గులకు అర్హత ధ్రువప త్రాలు పరిశీలన అనంత రం ముఖాముఖి ఇంట ర్వ్యూలు నిర్వహించి ఉద్యోగాల నిర్వహణకై అభ్యర్థులను ఎంపిక చేస్తారని జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి డి.హరి శేషు తెలిపారు కావున నిరుద్యోగ యువత ఈ యొక్క అవకాశాన్ని సద్వినియో గం చేసుకుని తమ కాళ్లపై తాము నిలబడే విధంగా జీవనోపాదులు పొందాలని ఆకాంక్షించా రు. మంగళవారం జాబ్ మేళా గోడపత్రికను మరియు మాండేటరీ రిజిస్ట్రేషన్ క్యూఆర్ కోడ్ పత్రికను జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆవిష్క రించారు. ఈ కార్యక్రమం లో వికాస జిల్లా మేనే జర్ గోళ్ల రమేష్, రాజేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## టిప్పర్ లారీ ఢీకొని గుర్తు తెలియని

# యువకుడు మృతి



**కొత్తపేట ఆత్రేయపురం విశ్వం వాయిస్ న్యూస్**

ఆత్రేయపురం మండలం మెర్లపాలెం గ్రామం వద్ద ఇసుక లోడింగ్ కి వెళ్తున్న టిప్పర్ లారీ ఢీకొని గుర్తు తెలియని యువకుడు మృతి కొత్తపేట నియోజకవర్గంలో ఇసుక లోడింగ్ కి వెళుతున్న లారీ ఢీకొని జరిగే మరణాల సంఖ్య రోజుకి పెరుగుతుంది మితిమీరిన వేగంతో వెళుతున్న ఈ టిప్పర్ లారీల వల్ల ప్రజలు అరచేతుల ప్రాణాలు పెట్టుకుని రోడ్డుపై ప్రయాణాలు చేయవలసి వస్తుంది. పోలీసులు రెవెన్యూ అధికారులు స్పందించి అక్రమ ఇసుక లారీల రవాణాను అరికట్టకపోతే మరెన్నో ప్రాణాలు గాల్లో కలిసిపోతాయి ఈ విషయం లో అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు.

# డ్రైన్ పూడిక తొలగింపు పనులను

## ప్రారంభించిన ఎమ్మెల్యే



**కొత్తపేటవిశ్వం వాయిస్ న్యూస్ :** కొత్తపేట మండలం అవిడి గ్రామంలో గోరింకలకాలువలో కలిసి డ్రైన్ పూడిక తొలగింపు పనులకు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడుతుందని అన్నారు. గత ప్రభుత్వ పాలనలో రైతులకు అన్యాయం జరిగిందని కనీసం కాలువలు, డ్రెయిన్లను పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. రైతులకు అండగా ఉంటామని అందుకే రైతులకు ఉపయోగకరమైన పనులు కూటమి ప్రభుత్వం చేపడుతుందని ఎమ్మెల్యే సత్యానందరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జొన్నాడ ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని

# గుత్తేదారులును ఆదేశించిన కలెక్టర్





**అమలాపురం, జిల్లా ప్రతినిధి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఇటీవల నిలిచిపోయిన జొన్నాడ ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు వేగవం తం చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సృష్టి కాంట్రాక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ గుత్తే దారులను ఆదేశించారు మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు జాతీయ రహదారుల అథారిటీ ఆఫ్ ఇండియా అధికా రులు గుత్తేదారులతో సమావేశం నిర్వహించి రిటైనింగ్ వాల్ , గడర్లు సర్వీస్ రోడ్లు అప్రోచ్ రోడ్లు మడికి, చొప్పెల్ల చెముడు లంక వద్ద సర్వీస్ రోడ్ల నిర్మాణం పై సమీక్షించారు. అదేవిధం గా పాసర్లపూడి – మామి డి కుదురు బైపాస్ రోడ్డు నిర్మాణ పనులపై సమీ క్షించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిటైనింగ్ వాల్ త్వరిత గతిన మట్టితో నింపుతూ పటిష్ట పరచాలని వీటికి సమాంతరంగా గడర్లు కాస్టింగ్, అప్రోచ్ సర్వీస్ రోడ్లు నిర్మాణాలను చేపడుతూ ఒప్పందం మేరకు సెప్టెంబర్ నాటికి నిర్మాణ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు రహదారుల భద్రత మరి యు ప్రమాదాల నివారణ కొరకు మడికి చొప్పెల్ల, చెముడు లంక గ్రామాల వద్ద జాతీయ రహదారి కి అనుబంధంగా సర్వీస్ రోడ్లను నిర్మించి స్థానిక ప్రజానీకం రాకపోకలకు మార్గం సుగమం చేయాల న్నారు. ఎంతోకాలంగా నిలిచిపోయిన పాసర పూడి– మామిడి కుదురు బైపాస్ రోడ్డు నిర్మాణ ప నులు భూసేకరణ జరిగి నంత మేరకు పనులు చేపట్టాలని ఇంజనీర్లను ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న భూసేకరణ సమ స్యలు త్వరలో పరిష్కరిస్తామని తెలి పారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నిషాంతి, డిఆర్ఓ రాజకుమారి ఆర్డీవో కే మాధవి, జాతీయ రహదారులు అథారిటీ ఆఫ్ ఇండియా పథక సంచాలకులు సురేంద్ర నాథ్, జాతీయ రహదారులు 216 సహా య ఇంజనీర్ వెంకట రమణ, సృష్టి కాంట్రాక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ గుత్తే దారుడు రామకృష్ణ, ల్యాండ్ సెక్షన్ సూపరింటెండెంట్ ఏసు బాబు ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీలకి మరొకసారి

# వెన్నుపోటు పొడిచిన "బాబు"



**మండపేట, విశ్వం వాయిస్ :** మండపేట నియోజకవర్గం వైస్సార్సీపీ ప్రధాన కార్యాలయం లో మంగళవారం ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో రాష్ట్ర షేక్ అండ్ షేక్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ అలీ ఖాన్ బాబా మాట్లాడుతూ వక్స్ బిల్లుకి అనుకూలంగా ఓటు వేయడం అలాగే ముస్లిం మైనార్టీలకు ఎన్నికల హామీలుగా రంజాన్ తోఫా, షాది ముబారక్ ఇటువంటి పథకాలు అమలు చేయకుండా రాష్ట్రంలో ముస్లిం మైనార్టీల మీద కపటి ప్రేమ చూపిస్తున్న కూటమి ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన నామినేటెడ్ పోస్టులలో కూడా రాష్ట్రవ్యాప్తంగా ఒకే ఒక్క మైనారిటీకి మార్కెట్ కమిటీ చైర్మన్ ఇవ్వడం అనేది మైనార్టీలకు ఎంత ప్రాధాన్యత కల్పించారు తేటతెల్లమవుతుందన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ కల్పించి ఎంతోమంది పేద ముస్లింలను అభివృద్ధి పథంలో ముందుకు నడిపించారు అదే బాటలో గడిచిన 5 సంవత్సరాలలో వైసిపి ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి 4% రిజర్వేషన్ కొనసాగిస్తూ 4 ఎమ్మెల్యేలు, 4 ఎమ్మెల్సీలు, ఒక డిప్యూటీ సీఎం, దేశంలోనే మొట్టమొదటిసారిగా మహిళకి శాసనమండలి డిప్యూటీ స్పీకర్ గా చట్టసభల్లో స్థానం కల్పించి గౌరవించడం జరిగిందన్నారు, అదే కాకుండా రాష్ట్రంలో 14 కార్పొరేషన్లకు ఛైర్మెన్లుగా, 33 మందికి కార్పొరేషన్ డైరెక్టర్లుగా, 20 మంది స్థానిక సంస్థలలో చైర్మన్ లగా, 29 వైస్ చైర్మన్లు, 243 కో ఆప్షన్ సభ్యులుగా, 2 నగరపాలక మేయర్లుగా వివిధ హెూదాలలో మైనార్టీలకు రాష్ట్ర చరిత్రలో రాజకీయ సాధికారత కల్పించిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి కి దక్కిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో ముస్లిం మైనార్టీలు ప్రతిరోజు జగన్ నామస్మరణ చేస్తూ జగన్మోహన్ రెడ్డిని విమర్శించడమే పనిగా పెట్టుకున్నారే కానీ ఈ కూటమి ప్రభుత్వంలో ముస్లిం మైనార్టీల అభివృద్ధి జరగడం లేదని ఎద్దేవా చేశారు. ఎన్నికల హామీగా ప్రతి ఇంటింటికి తిరిగి ఎన్నికల హామీగా ఇచ్చిన రంజాన్ తోఫా ఇప్పటివరకు ఇవ్వలేదు అన్నారు,జగన్మోహన్ రెడ్డి గారి హయాంలో ఇచ్చిన పథకాలతో మరిన్ని పథకాలు ఇస్తానన్న షాదీ తోఫా, మరణించిన వారి కుటుంబ సభ్యులకు లక్ష రూపాయలు ఇప్పటివరకు కూటమి ప్రభుత్వం ఇవ్వలేదు సరి కదా సూపర్ సిక్స్ లో అమ్మ ఒడి ఉచిత బస్సు రైతులకు భరోసా ఇటువంటి పథకాన్ని అమలు చేయని కూటమి ప్రభుత్వం మైనార్టీలపై దాడులు అధికంగా జరగడం కూడా ప్రజలందరూ చూస్తున్నారు. అలాగే నూర్ భాషా దూదేకుల కార్పొరేషన్ కు ఈ రోజుకి కమిటి నియమించకపోవడం పట్ల కూటమి ప్రభుత్వంలో ఉన్న ముస్లింలు పునరాలోచించుకోవాలని లేదంటే ముస్లింలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని హెచ్చరించారు.

## డ్రీమ్స్ స్పోర్ట్స్ మీట్ విజేతలకు బహుమతులు

# అందించిన కలెక్టర్, డిపిఆర్ఈఓ



**అమలాపురం, జిల్లా ప్రతినిధి, విశ్వం వాయిస్ న్యూస్ :** క్రీడల పట్ల ఆసక్తిని కనబ రుస్తూ క్రీడా ప్రతిభను చాటాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఇంజనీర్లకు సూచించారు స్థానిక దండోరా కమ్యూ నిటీ వారు అంబేద్కర్ కోనసీమ జిల్లా స్థాయిలో అందరూ ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు డ్రీమ్స్ 2025 పేరిట స్పోర్ట్స్ మీట్ నిర్వహించి విజేతలకు జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ జిల్లా పంచాయతీరాజ్ డిపిఆర్ఈఓ పి రామ కృష్ణారెడ్డి వార్ల చేతుల మీదుగా విజేతలకు మెమెంటోలు షీల్డ్ ను బహుకరించారు. ఈ స్పోర్ట్స్ మీట్ క్రీడలను ఆది నుండి వెన్నంటి ఉండి ముందుకు తీసుకొని వెళ్లిన పంచాయతీరాజ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అన్యం రాంబాబు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గా ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు లకు సహాయం ఇంజనీర్లుగా పదోన్నతి పొంద దానికి డిప్లొమా ఇంజ నీర్స్ అసోసియేషన్ తరపున కృషి చేస్తానని తెలిపారు, పి ఆర్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి ఎస్ రాజకు మార్ మాట్లాడుతూ స్పోర్ట్స్ మీట్ రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచింద న్నారు. జిల్లా గ్రామీణ నీటి సరఫరా పారిశుద్ధ్య విభాగం కార్యనిర్వహక ఇంజనీరింగ్ సిహెచ్ ఎన్వి కృష్ణారెడ్డి ప్రసంగిస్తూ సిబ్బంది నమ్మకాన్ని కాపాడుకోవాలన్నారు. క్రికెట్ విన్నెర్స్ కొత్తపేట బృందాన్ని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ ప్రత్యేకం గా అభినందించారు ఈ కార్యక్రమంలో రహదారులు భవనాల శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్ రాము సిపిఓ పి వెంకటేశ్వర్లు, గృహ నిర్మాణ సంస్థ ఇంజనీర్లు, డ్రైనేజీ విభాగం కార్య నిర్వాహక ఇంజనీర్ ఎం వి వి కిషోర్,. అన్ని డిపార్ట్మెంట్ ఇంజనీర్స్,, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు సుమారు 400 మంది, తదితరులు పాల్గొన్నారు


మరిన్ని వార్తా విశేషాలకై... www.viswamvoice.com

విశ్వంవాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

# ఎడిటర్ వాయిస్

## ఎర్ర జెండా రెపరెపలు

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) 24వ అఖిల భారత మహాసభ తమిళనాడులోని మదురై నగరంలో విజయవంతంగా నిర్వహించడం ముదావహం. గత దశాబ్ద కాలంలో పార్టీ అనుసరించిన రాజకీయ విధానం, దాని అమలు తీరును ఆత్మవిమర్శనా పూర్వకంగా ఒక సమీక్షా నివేదికను రెండు నెలల ముందే పార్టీ శ్రేణులకు అందించి దానిపై శాఖ మొదలు అన్ని స్థాయిల్లో చర్చ అనంతరం మహాసభలో కూలంకషంగా చర్చించడం ప్రజాస్వామిక పని తీరుకు నిదర్శనం. రాజకీయ విధాన సమీక్ష ప్రాతిపదికగా రూపొందించిన రాజకీయ తీర్మానాన్ని బహిరంగంగా విడుదల చేసి సవరణలు, సూచనలు, సలహాలు ఆహ్వానించి, వాటిపైనా మహాసభ చర్చించింది. ఆమోదించిన రాజకీయ విధానాన్ని ఆచరణలోకి తేవడానికి పార్టీ నిర్మాణ పటిష్టత పెంచడానికి తీసుకోవలసిన చర్యలను గురించి నిర్మాణ నివేదిక మార్గ నిర్దేశనం చేసింది. ఈ మూడు డాక్యుమెంట్లపై కూలంకషమైన చర్చ సాగించి అన్నిటినీ మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించడం ఒక ముందడుగు. ఆ రీత్యా 'పార్టీ ఐక్యతకు పటిష్టతకు ఈ మహాసభ ప్రతీక' (దిస్ ఈజ్ ఎ కాంగ్రెస్ ఆఫ్ యూనిటీ అండ్ కన్సాలిడేషన్) అని వ్యాఖ్యానించడం సరైనది. సిపిఐ(ఎం) స్వతంత్ర శక్తిని పెంచుకోవాలనీ వామపక్ష ఐక్యతను పెంపొందించాలని మహాసభ తీసుకున్న నిర్ణయం ఎంతో సబబైనది. సామ్రాజ్యవాదాన్ని, అంతర్జాతీయ ఫైనాన్స్ పెట్టుబడిని నఖశిఖ పర్యంతం వ్యతిరేకించడం, సోషలిజం పట్ల మహాసభ అచంచల విశ్వాసం వ్యక్తం చేయడం కొనియాడదగినది. దేశంలో నయా ఫాసిస్టు ధోరణులు వ్యక్తమవుతున్నాయనీ కార్పొరేట్-మతతత్వ కూటమిని ఒంటరి చేసి ఓడించాలని మహాసభ ఏకగ్రీవంగా నిర్ణయించిన కీలక పిలుపు ఆచరణాత్మకమైనది. ఈనాటి పరిస్థితులను మార్చి శ్రమజీవుల రాజ్యానికి బాట వేసేందుకు అదే సరైన మార్గం! అఖిల భారత మహాసభలో పార్టీ విధాన నిర్ణయాలు చేసే కేంద్ర కమిటీని, వాటిని అమలు చేయడానికి పొలిట్‌బ్యూరోను, ప్రధాన కార్యదర్శిని ఎన్నుకుంటారు. నూతన ప్రధాన కార్యదర్శిగా ఎంఎ బేబి ఎన్నికయ్యారు. 85 మందితో కూడిన కేంద్ర కమిటీలో 35 మంది కొత్తగా రావడం, అందులో మహిళలు, అణగారిన తరగతులకు చెందినవారి ప్రాతినిధ్యం పెరగడం శ్లాఘనీయం. పార్టీ నిబంధనలు అందరికీ శిరోధార్యమంటూ నిర్దేశిత వయసు మీరిన హేమాహేమీలు స్వచ్ఛందంగా తప్పుకొని తమ బాధ్యతలను తమకంటే చిన్నవారికి అప్పగించడం ఆ పార్టీకే చెల్లింది! కొన్ని ప్రధానమైన జాతీయ అంతర్జాతీయ సమస్యలపై వివిధ తీర్మానాలను మహాసభ ఆమోదించింది. తద్వారా పాలకుల విధానాలను ఎండగట్టడంతోపాటు ఆయా అంశాలపై పార్టీ వైఖరిని కూడా వెల్లడించింది. భారత కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో పార్టీ అఖిల భారత మహాసభలను మూడు సార్లు నిర్వహించిన ఘనత మదురై నగరానికి దక్కింది. మహాసభకు ముందు మదురైలో, తమిళనాట నలుదిక్కులా వివిధ సమకాలీన అంశాలపై 50కి పైగా సదస్సులు నిర్వహించారు. నిష్ణాతులైన నిపుణులూ ఉద్దండ రాజకీయవేత్తలూ వాటికి హాజరు కావడంతో రాష్ట్రమంతటా విస్తారమైన చర్చకు దోహదపడడం గమనార్హం. ఏప్రిల్ 3న ఫెడరలిజంపై జరిగిన సదస్సు వాటికి కొస మెరుపు! కేరళ, తమిళనాడు ముఖ్యమంత్రులు హాజరై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విపక్ష పాలిత రాష్ట్రాలపట్ల అనుసరిస్తున్న వివక్షను ఎండగట్టారు. రాజ్యాంగ మౌలిక సూత్రాలను దెబ్బతీస్తున్న నిరంకుశ కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా లౌకికవాదులు, దేశభక్తియుత శక్తులు ఐక్యంగా ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. చెన్నై మహానగరంలో మహనీయుడు కారల్ మార్క్స్ విగ్రహాన్ని ప్రతిష్టిస్తామన్న ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రకటన స్వాగతించదగినది. మహాసభ ముగింపుగా ఆదివారంనాడు మదురై అరుణార్ణవమైంది. భారీ బహిరంగసభ సిపిఐ(ఎం) ప్రతిష్టను ఇనుమడింపజేసింది. వేలాదిమంది యువతీ యువకులతో సాగిన ఎర్ర దండు కవాతు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ముమ్మాటికీ 'భవిష్యత్తు ఎర్ర జెండాదే'నని సిపిఐ(ఎం) అఖిల భారత మహాసభ చాటి చెప్పింది.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# పట్టణ భద్రత కోసం సీసీ కెమెరాలు సమకూర్చిన ఛాంబర్ ఆఫ్ కామర్స్

### అభినందించిన అమలాపురం డిఎస్పీ



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం పట్టణంలోని ప్రజలు, వ్యాపారుల భద్రత దృష్టిలో పెట్టుకొని ది. అసోసియేషన్ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కల్వకొలను తాతాజీ ఆధ్వర్యంలో ఛాంబర్ సభ్యులు మంగళవారం 2,00,000(రెండు లక్షల రూపాయలు) విలువచేసే సీసీ కెమెరాలను సమకూర్చి అమలాపురం డిఎస్పి టిఎస్ఆర్కే ప్రసాద్, పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.వీరబాబుకు అందజేశారు. ఈ సీసీ కెమెరాలను అమలాపురం పట్టణంలోని ముఖ్య కూడళ్లలో అనగా గడియార స్తంభం, ముమ్మిడివరం గేటు సెంటర్, శుభ కలశం వద్ద ఏర్పాటు చేయనున్నట్లు సిఐ వీరబాబు తెలిపారు. ప్రజల భద్రత కోసం సీసీ కెమెరాలు సమకూర్చిన చాంబర్ సభ్యులను ఈ సందర్భంగా డిఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో చాంబర్ కార్యదర్శి యెందూరి నాగబాబు, సంగిడి బాబులు, చిక్కం సీతయ్య, కుప్పాల రామకృష్ణ, సప్పా నాగేశ్వరరావు, ఆకే సూరిబాబు, యర్రా సతీష్, అడపా బాబ్జీ, అప్పలరాజు, తోట బాబ్జీ, తిరుమనాధం బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

### తల్లిదండ్రులు నేటి తరానికి

# భారం అయిపోతున్నారా..?

### సొంత వారి నిరాదరణతో స్వర్ణాంధ్రకు చేరిన వృద్ధులు



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** కని, పెంచి,పోషించిన తల్లిదండ్రులు నేటి తరానికి భారం అయిపోతున్నారా..? పెన్షన్ వస్తున్న, ఆర్థికంగా కుటుంబానికి చేదోడుగా ఉంటున్న,వారిని ఆదరించడంలో ఎందుకు ఫెయిల్ అవుతున్నారో అసలు కుటుంబ బంధాలు ఎక్కడ విఫలమవుతున్నాయో చెప్పలేకుండా ఉన్నాం. అసలు వివరాల్లోకెళితే అతను ఒక మాజీ సైనిక ఉద్యోగి .నెలకు సుమారు 18 వేల పెన్షన్ సౌకర్యం ఉంది.కానీ కుటుంబం ఆదరించకపోవడంతో కొడుకుతో ఓ మాట చెప్పి రాజమండ్రి వచ్చేసాడు .రైల్వే స్టేషన్ లో దిగిన తర్వాత ఎక్కడికి వెళ్లాలో తెలియక బెదురు చూపులు చూస్తుంటే రాము అనే ఆటో డ్రైవర్ అతన్ని స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమంలో చేర్చాడు.అతని వయసు 74 సంవత్సరాలు కాకినాడ దగ్గర గొల్లలమామిడాడ అని చెబుతున్నాడు.ఇక కళ్యాణం వెంకన్న వయస్సు 74 సంవత్సరాలు ఉచ్చిలి గ్రామము ఆత్రేయపురం మండలానికి చెందిన వ్యవసాయ కూలీగా పనిచేసేవాడు.వృద్ధాప్యం వచ్చిన తర్వాత ఇంట్లో మనశ్శాంతి లేక వచ్చేసానని ఇంట్లో వాళ్లకి నేనెక్కడున్నాను చెప్పొద్దని వేడుకుంటున్నాడు.ఇలా చెప్పుకుంటే పోతే అడపా వెంకటరావు వయసు 74 శ్రీకాకుళం జిల్లాకు చెందిన వాడు భార్య పేరు నాగమణి వయస్సు 60.వారిద్దరూ కుమార్తె ఇంటికి వెళ్లి తిరిగి కొంతమూరులో ఉంటున్న కుమారుని చూద్దామని రాజమండ్రి కి చేరారు.కొడుకు ఇంటికి తాళం వేసుకొని ఎక్కడకు వెళ్లాడో తెలియక స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందుతు న్నారు.ఇలా చెప్పుకుంటూ పోతే అనేకమంది వృద్ధులు సొంత కుటుంబ సభ్యుల నిరాధారణ గురై ఇలా రోడ్డున పడటం తదుపరి వృద్ధాశ్రమాలు వారిని చేరదీయడం జరుగుతుంది. స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమం నిర్వాహకులు రాంబాబు మాట్లాడు తూ వారు కోపగించి వచ్చిన, కుటుంబ నిరాధారణతో వచ్చిన వారిని అక్కున చేర్చుకుని ,ఆదరించి వీలైతే తిరిగి వారి కుటుంబ సభ్యులకు చేర్చడం లేదా వారికి స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమంలో ఆశ్రయం కల్పించి చివరి వరకు వారిని సొంత తల్లిదండ్రుల చూసుకుంటున్నామని చెప్పారు. వారి కుటుంబ సభ్యులు గానీ, బంధుమిత్రులు గాని ఎవరు వచ్చినా ఈ వృద్ధులని వారికి తిరిగి అప్పగిస్తామని వివరాలకు స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమం లాలాచెరువులో సంప్రదించాలని రాంబాబు కోరారు.

### ఆకట్టుకున్న చిన్నారుల కళా ప్రదర్శనలు కేశవ స్వామికి

# అనూస్ చిన్నారుల కళా నీరాజనం









**కొత్తపేట ఆత్రేయపురం విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ స్వామి వారి కళ్యాణ మహోత్సవాలలో భాగంగా సోమవారం రాత్రి అను సకల కళల ఉచిత శిక్షణా కేంద్రం చిన్నారులు నిర్వాహకుడు శ్యామ్ మాస్టారు ఆధ్వర్యంలో చేసిన కళా నీరాజనం విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో చిన్నారులు డాన్స్,మ్యాజిక్ తో పాటు వివిధ వాయిద్యాలతో తమ కళా నైపుణ్యాలతో కేశవ స్వామి కి కళా నీరాజనాన్ని అర్పించారు.అనంతరం ఈవో బీహెచ్ వి రమణమూర్తి నాగమణి దంపతులు ప్రతిభ చూపిన చిన్నారులకు సర్టిఫికెట్లు కండువాళ్ళతో సత్కరించారు.కార్యక్రమంలో ఆలయ సిబ్బంది శ్రీను,దత్తు, సునీత,డాక్టర్ మోహిత్,సీత, అన్నపూర్ణలు,గడ్డం వెంకట్రావు లు పాల్గొన్నారు..

# అత్యంత ఘనంగా డాన్ బోస్కో ప్రిపరేటర్ స్కూల్ పేరెంట్స్ గ్రాండ్ సెలబ్రేషన్స్ డే



రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ : పిల్లలకు మొదటి ఉపాధ్యాయురాలు తల్లిని వారు చిన్నతనం నుంచి మంచి అలవాటులతో మంచి వాతావరణంలో పెంచి విద్యాబుద్ధులు నేర్పితే భవిష్యత్తు లో అత్యున్నత శిఖరాలకు చేరుకుంటారని డాన్ బోస్కో సంస్థ రెక్టర్ రెవరెండ్ ఫాదర్ బాలరాజ్ పేర్కొన్నారు. మంగళవారం డాన్ బోస్కో ప్రిపరేటరీ స్కూల్ ఆధ్వర్యంలో జరిగిన పేరెంట్స్ గ్రాండ్ సెలబ్రేషన్స్ డే అత్యంత ఘనంగా నిర్వహించారు ముందుగా విద్యార్థుల తల్లిదండ్రులకు సరదా సన్నివేశాలతో కూడిన ఆటపాటలను నిర్వహించారు. ముఖ్యంగా విద్యార్థుల తల్లిలకు మ్యూజిక్ చైర్స్,, రిప్మ్ డాన్స్ సర్కిల్స్, టగ్ ఆఫ్ వార్ గేములు ఫాదర్ యోహాన్ సిస్టర్స్ ఉపాధ్యాయినీయుల తో నిర్వహించారు. నిరంతరం బిజీగా ఉండే తల్లిదండ్రులకు ఈ గేములు సంతోషంతో పాటు సంతృప్తినిచ్చి సమాజంలో బంధాలను పెంపొందించేందుకు ఇటువంటి ఆటపాటలు సంతోష నింపుతాయని తల్లిదండ్రుల పేర్కొనడం విశేషం. అలాగే ఈ స్కూల్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్యాం బాబు మాట్లాడుతూ విద్యార్థులుకు నేడు తల్లిదండ్రులు విద్య కన్న ముందు సెల్ ఫోన్ తో సహవాసం చేసే అలవాట్లు నేర్పిస్తున్నారని సెల్ ఫోన్ తుపాకీ కన్నా ప్రమాదకరమని వాటి ప్రభావం పిల్లలపై చాలా చూపుతుందని భవిష్యత్తులో ప్రమాదకరంగా తయారయ్యే అవకాశం ఉందని కాబట్టి వారిని సెల ఫోన్ దూరంగా ఉంచి కుటుంబ సభ్యులతో పెద్దలతో బాంధవ్యాలను పెంపొందించే ఏర్పాట్లు చేయాలని వారు కోరారు.అనంతరం ఆటపాటల్లో గెలుపొందిన విద్యార్థులు తల్లిదండ్రులకు బహుమతి ప్రధానోత్సవం చేశారు ఈ కార్యక్రమంలో ఫాదర్ యోహాను సిస్టర్ శాంతి, జెస్సి జోసెఫ్ ఉపాధ్యాయులు యార్లగడ్డ జ్యోతి కౌరు రేవతి పోలుమాటి శ్రీ సుధా వడ్లమూడి రేష్మి నక్క శిరీష గౌతం ఆశ కత్తులు రామజ్యోతి సిస్టర్లు తదితరులు పాల్గొన్నారు..

### ముస్లింల ఆస్తులను కాజేసే కుట్రలో భాగంగానే

# ఈచట్టం తెచ్చారు

### వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగ ఉల్లంఘనే..
### ముస్లింల అస్తిత్వాన్ని అస్థిరపరిచే కుట్ర
### సిపిఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ రాజమండ్రి నగర కమిటీ కార్యదర్శి ఎస్. కిరణ్ కుమార్



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** దేశంలోని సుమారు 22 కోట్ల మంది ముస్లింల అస్తిత్వాన్ని అస్థిరపరిచేలా వక్ఫ్ సవరణ చట్టాన్ని కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఆమోదింపజేసు కుందని సీపీఐ (ఎం.ఎల్ )న్యూడెమోక్రసీ రాజమండ్రి కార్యదర్శి ఎస్.కిరణ్ కుమార్ అన్నారు. మావో భవన్ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈ బిల్లుకు టీడీపీ, జనసేన మద్దతు పలకడం ద్వారా దేశంలోని ముస్లింల మేలును కాంక్షించబోమనే విషయాన్ని రుజువు చేశాయని విమర్శించారు. ముస్లిం ల ఆస్తులను కాజేసే కుట్రలో భాగంగానే ఈ చట్టం తెచ్చారని, మత విద్వేషాలు రెచ్చగొట్టడమే బీజేపీ ప్రధాన అజెండా అని ధ్వజమెత్తారు. ఈ చట్టం ముస్లింల షరియతు పూర్తి విరుద్ధమన్నారు. ముస్లిం ల అభివృద్ధికి దానం చేసిన స్థిర, చర ఆస్తులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఆధీనంలో ఉంచుకోవాలని, తద్వారా వారిని అణచివేసే లక్ష్యంతోనే ఇలాంటి నల్ల చట్టం తీసుకువచ్చారన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 25, 26లను అపహాస్యం చేస్తూ ముస్లింలను భయభ్రాంతులకు గురి చేయాలని చూస్తున్నారన్నా రు. అన్యాక్రాంతమైన లక్షలాది ఎకరాల భూములను తిరిగి స్వాధీనం చేసుకునేలా చట్టంలో ఎలాంటి మార్పూ చేయలేదని, ఇది కేవలం బడాబాబులకు దోచిపెట్టడమేనని కిరణ్ కుమార్ విమర్శించారు. ముస్లింలసామాజిక, ఆర్థిక, రాజకీయ ప్రయోజనాలకు హాని తలపెట్టే ఎటువంటి చర్యలు చేపట్టకూడదని చెప్పారు. ఎన్ఆర్సీ బిల్లును సైతం రాష్ట్రంలో అమలు చేసేది లేదని అసెంబ్లీలో గత ప్రభుత్వం తీర్మానం చేసిందని ,పార్లమెంటు ఉభయ సభల్లో వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకించడం ద్వారా దేశవ్యాప్తంగా మతసామరస్యాన్ని కాంక్షించే మేధావులు, లౌకికవాదులు గత ప్రభుత్వం ప్రశంసిస్తున్నారని చెప్పారు. ముస్లింలకు ఎటువంటి నష్టం జరగనివ్వనని ఇఫ్తార్ విందులో హామీ ఇచ్చి, రెండు రోజులు తిరగక ముందే వ సవరణ చట్టానికి చంద్రబాబు మద్దతు పలికారని, చెప్పిన మాటపై ఎప్పుడూ నిలబ డరనే విషయాన్ని మరోసారి రుజువు చేశారని దుయ్యబట్టారు. ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా రాష్ట్రంలో అన్యా క్రాంతమైన వక్ఫ్ భూములను తిరిగి స్వాధీనం చేసు కునేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. టీడీపీలోని ముస్లిం నాయకులు ఇప్పటికైనా ఆత్మపరిశీలన చేసుకుని, వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని, దీని కోసం పార్టీలకతీతంగా ఉద్యమించడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

### బడుగువానిలంక మీదుగా ఎవరు నడకదారిలో వెళ్లకూడదు

# రెవిన్యూ అధికారులు



**కొత్తపేట విశ్వం వాయిస్ న్యూస్ :** గోదావరి (గౌతమి) పాయలో నీటి ప్రవాహం అధికంగా ఉన్నందున కోనసీమ తిరపతిగా ప్రసిద్ధి చెందిన ఆత్రేయపురం మండలం వాడపల్లి వెంకటేశ్వర స్వామి తీర్థ మహోత్సవం,కళ్యాణ మహోత్సవ వేడుకలకు బడుగువానిలంక మీదుగా ఎవరు నడకదారిలో వెళ్లకూడదని రెవిన్యూ అధికారులు హెచ్చరించారు. ఈ మేరకు ఆలమూరు, కడియం మండలాల పరిధిలో రెవెన్యూ అధికారులు దండోరా ద్వారా తెలియజేస్తున్నారు.

# సత్యానందరావు చేతుల మీదుగా ప్రభుత్వ పాఠ్య పుస్తకాలను పంపిణీ



**కొత్తపేట విశ్వం వాయిస్ న్యూస్** కొత్తపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెండవ సంవత్సరంలో ప్రవేశించిన విద్యార్థులకు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చేతుల మీదుగా ప్రభుత్వ పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజేతలకు అభినందన



**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లవరం మండలం ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ జిల్లా స్థాయి లో డ్రీమ్ – 225 పేరుతో నిర్వహించిన క్రీడల పోటీల్లో క్రికెట్ , క్యారమ్ విభాగాల్లో రన్నర్స్ గా నిలిచి కప్ గెలుచుకున్నారు. వారని ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ అభినందించి పట్టుదలతో కృషి చేసి మండలాన్ని జిల్లాలో అగ్రస్థానంలో నిలపాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్, ఏ ఈ ఫకీర్ ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ మణి కిరణ్, వెంకటేష్, శ్రీదేవి , దిలీప్, ముఖేష్, నవీన పాల్గొన్నారు.

విశ్వం వాయిస్
VISWAMVOICE TELUGU DAILY
కాకినాడ
జిల్లా ఎడిషన్
బుధవారం, 9-4-2025
www.viswamvoice.com



# జనసేన పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం

**కాకినాడ రూరల్: విశ్వం వాయిస్ న్యూస్.** కాకినాడ నియోజకవర్గం కాకినాడ రూరల్ లో గల శశికాంత్ నగర్ లో ఇటీవల జనసేన పార్టీలో చేరిన సెలీన్ ప్రియ స్వగృహంలో జనసేన పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ,విశిష్టఅతిథిగా తెలుగుదేశం కాకినాడ రూరల్ నియోజకవర్గ కో-కోఆర్డినేటర్ కటకంశెట్టి ప్రభాకర్ తోపాటు పలువురు మహిళా నాయకులు పాల్గొనగా వారిని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నానాజీ మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మహిళలకు అన్ని రంగాల్లో అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని,పార్టీలో వీర మహిళలే కీలకంగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు. జనసేన పార్టీ నాయకురాలు సెలీన్ ప్రియ, జనసేన పార్టీ అధికార ప్రతినిధి పిల్లరిశెట్టి రాజేశ్వరిలు మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షుడు కొణిదేల పవన్ కళ్యాణ్ మహిళలకు పెద్ద పీట వేసారని తెలిపారు. జనసేన పార్టీని మరింత బలోపేతం చేసేవిధంగా కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకినాడ రూరల్ ఎంపిపి అనంతలక్ష్మి త్రిమూర్తులు,ఏఎంసి చైర్మన్ ముద్రగడ రమేష్, పుల్లా శ్రీరాములు, కాకినాడ రూరల్ మండల అధ్యక్షుడు కరెడ్ల గోవింద్,ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి శిరంగి శ్రీను, జనసేన పార్టీ ఎస్సి సెల్ నాయకులు పాండ్రంకి రాజు,తదితరులు పాల్గొన్నారు.

# నేడు తెదేపా ఆధ్వర్యంలో ప్రజాదర్బార్

**కాకినాడసిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ ఆదేశానుసారం 9 తేదీ బుధవారం ఉదయం 10 గంటలకు కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయములో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజా దర్బార్ " కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమములో కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్, రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు, పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, జగ్గంపేట శాసనసభ్యులు టీటీడీ పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రు, కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరావు (కొండబాబు), ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, తుని శాసనసభ్యులు యనమల దివ్య, ప్రత్తిపాడు శాసనసభ్యులు వరుపుల సత్యప్రభ, పిఠాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఎస్ వి ఎస్ ఎన్ వర్మ, కాకినాడ రురల్ కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణమూర్తి, కో కో ఆర్డినేటర్ కటకంశెట్టి వెంకట ప్రభాకర్ (బాబీ) పాల్గొని ప్రజలు, నాయకులు, కార్యాకర్తల వద్ద నుండి వినతులను స్వీకరించి వాటి పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు. ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కాకినాడ జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయానికి చేరుకొని వినతులను సమర్పించి ఈ అవకాశాన్ని సద్వినియోగము చేసుకొనవలసినదిగా కోరారు.

### సీతారాముల కళ్యాణ మహోత్సవములలో
# యువ నాయకుడు
## జనసేన నాయకుడు యంగ్ అండ్ డైనమిక్ లీడర్ జెమ్మి హాజరు



**కాకినాడ రూరల్(కరప), విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ రూరల్ నియోజకవర్గంలో కరప మండలం వేళంగి గ్రామంలోఉన్నకొత్తపేట, ధనమ్మచెరువుగట్టు, పెద్ద హరిజన పేట, కె ఎస్ పేట లలో ఆదివారం జరిగిన సీతారాముల కల్యాణ మహోత్సవ మునకు ముఖ్యఅతిథిగా రామాలయం ఆలయ కమిటీ, గ్రామాలలో ఉన్న జనసేన నాయకులు మరియు పెద్దల ఆహ్వానం మేరకు గరగసత్యనారాయణ( బి. ఏ )కుమారుడు కాకినాడ రూరల్ జనసేన నాయకుడు యంగ్ అండ్ డైనమిక్ లీడర్ జెమ్మి హాజరయ్యారు. పిలవగానే సీతారాములకళ్యాణ మహోత్సవమునకు వచ్చినందుకు కమిటీ సభ్యులందరూ కృతజ్ఞతలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ వేళంగి గ్రామంలోఅన్నికాలనీలలోనూ శ్రీరామ నవమివేడుకలనుప్రతిసంవత్సరంజరపడం సంతోషంగా ఉందని. అందరికీ సీతారాముల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మన పూర్వీకుల కాలం నుండి ఇప్పటి జనరేషన్ వరకు సీతారాముల కళ్యాణం మహోత్సవంను అన్నిచోట్ల భోజనాలు పెట్టి, అంగరంగ వైభవంగా జరపడం చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. అలాగే మా గ్రామంలో వినాయక చవితి, దేవి నవరాత్రులను, ఏనుగు సంబరాలను, క్రిస్మస్ లను, రంజాన్, సంక్రాంతి పండుగలను చాలా వైభవంగా మాగ్రామస్తులునిర్వహిస్తూఉంటారనితెలియజేశారు. ముఖ్యంగా యువత చెడు మార్గాలకు అలవాటు పడకుండా మద్యానికి బానిస అవకుండా, గొడవలకు, జూదం నికి దూరంగా ఉండాలని పెద్దలందరినీ గౌరవించాలని, అందరూ చక్కగా చదువుకుని మంచి మంచి ఉద్యోగాలలో స్థిరపడాలని తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని యువతను కోరారు. ఆహ్వానించిన కమిటీ సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. వాసంశెట్టి సుబ్బారావ్ కంచిసత్తిబాబు, పురసత్య ప్రసాద్, కంచితేజ, కొప్పిశెట్టి తలుపులయ్య, ముసిని శ్రీను, లక్ష్మణరావు, జీలకర్ర దుర్గాప్రసాద్, తదితరులు ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు.

# ట్రాఫిక్ మళ్లింపు




**కాకినాడరూరల్, విశ్వం వాయిస్ న్యూస్** ఆరు రోజులపాటు భారత్- అమెరికా దేశాల సంయుక్త సైనిక విన్యాసాలు కాకినాడ సముద్ర తీర ప్రాంతంలో జరుగుతున్నందున ఈ సైనిక విన్యాసాలు కారణంగా తిమ్మాపురం,ఉప్పాడ కొత్తపల్లి మధ్యగల బీచ్ రోడ్ ను నిషేధిత ప్రాంతంగా పరిగణించి,సోమవారం అర్ధ రాత్రి నుండి బీచ్ రోడ్ గుండా ప్రయాణించే వాహనాలను దారి మళ్లించడమైనదని జిల్లా ఎస్పీ బిందుమాధవ్ తెలిపారు. ఈ కార్యక్రమం ఈనెల 13 వ తేదీ వరకు కొనసాగుతుందని, కాబట్టి వాహనదారులు ట్రాఫిక్ మళ్లింపు గుర్తించి, పోలీసులకు సహకరించవలసిందిగా జిల్లా ఎస్పీ కోరారు.

# ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలి



**తాళ్ళరేవు, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండలంలో ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలని అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుప్పి అదృష్టదీపుడు అధ్యక్షతన జరిగిన సమావేశం లో కోరంగి గ్రామంలో మాట్లాడారు. కోరంగి గ్రామంలో చేస్తున్న ఉపాధిహామీ కూలీలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సకాలంలో వేతనాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవ సాయ కార్మిక సంఘం నాయకులు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# వర్షాలపై రైతులను అప్రమత్తం చేయాలి
## ఎంపిడిఓ కృష్ణ మోహన్



**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లవరం ఎంపిడిఓ కార్యాలయం లో సోమవారం పంచాయితీ కార్యదర్శులకు సోమవారం ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ మాట్లాడుతూ జిల్లా జాయింట్ కలెక్టర్ సూచనలు మేరకు రేపటినుండి వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వరి రైతులకు సచివాలయం సిబ్బంది ద్వారా , వాట్సప్ గ్రూప్ ల ద్వారా పంట కోత వర్షాలు తగ్గేవరకు వాయిదా వేసుకోవాలని అవగాహన కల్పించాలని, ఇప్పటికే హార్వెస్టింగ్ అయిన చోట ధాన్యం ను సురక్షిత ప్రాంతాల్లో భద్రపరిచేలా అప్రమత్తం చేయాలన్నారు. వర్క్ ఫ్రం హెూం, నాన్ రెసిడెంట్ ఆంధ్రా, డెత్ కన్ఫర్మేషన్, చైల్డ్ ఆధార్ నమోదు, బర్త్ సర్టిఫికెట్ వెరిఫికేషన్, హౌస్ హెూల్డ్ ఇమేజ్ సర్వే ల ప్రగతి సచివాలయం వారీగా సమీక్ష జరిపి నూరు శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.



### లయన్స్ క్లబ్ కైలాస భూమికి
# 50 వేల రూపాయలు

**తాళ్ళరేవు,విశ్వం వాయిస్ :** కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండల పరిధిలోని లయన్స్ క్లబ్ కైలాస భూమి అభివృద్ధికి మంగళవారం తాళ్ళరేవు శ్రీ సూర్య భాస్కర కళ్యాణ మండపం అధినేత, పాత కోరింగ వాస్తవ్యులు శ్రీ శి%శీ%గనమల్లి మారుతి పోతురాజు వర్మ అండ్ బ్రదర్స్ మంచి సేవా దృక్పథంతో తాళ్ళరేవు లయన్స్ కైలాస భూమి అభివృద్ధికి 50వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. తాళ్ళరేవు లయన్స్ క్లబఅధినేత, పాత కోరింగ వాస్తవ్యులు శ్రీ శి%శీ%గనమల్లి మారుతి పోతురాజు వర్మ అండ్ బ్రదర్స్ మంచి సేవాదాతృత్వంతో తాళ్ళరేవు లయన్స్ కైలాస భూమి అభివృద్ధికి 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు బిళ్లకుర్తి శ్రీనివాసరెడ్డి, నడింపల్లి వినోద్ రాజు, లయన్స్ క్లబ్ మెంబర్లు నాయకులు ఉన్నారు.

### దిగొచ్చిన ప్రభుత్వం..
# ఆరోగ్య శ్రీ కొనసాగింపు

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆరోగ్య శ్రీ సేవలను నెట్వర్క్ ఆస్పత్రులు నిన్న నిలిపివేయడంతో ప్రభుత్వం రంగంలోకి దిగింది. రూ.500 కోట్ల బకాయిలు తక్షణం చెల్లిస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇవ్వడంతో సమ్మె విరమిస్తున్నట్లు నెట్వర్క్ ఆస్పత్రులు ప్రకటించాయి. దీంతో ఇవాల్టి నుంచి ఆరోగ్య శ్రీ సేవలు యథావిధిగా కొనసాగనున్నాయి. అటు ఈ నెల 10 తర్వాత ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్తో నెట్వర్క్ ఆస్పత్రుల ప్రతినిధులు చర్చలు జరపనున్నారు.

### స్వచ్ఛ ఫర్ లిటిల్ బర్డ్స్ పోస్టర్ ను
# ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



**కాకినాడ కలెక్టరేట్, విశ్వంవాయిస్ న్యూస్ :** కాకినాడ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, పడాల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూపొందించిన స్వేచ్ఛ ఫర్ లిటిల్ బర్డ్స్ పోస్టరును మంగళవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్..రాష్ట్ర రెడ్ క్రాస్ చైర్మన్ వైడీ.రామారావు, పడాల ఛారిటబుల్ ట్రస్ట్ సీఈవో పీ.సూర్య ప్రసాద్ తదితరులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ పిల్లల భద్రత, రక్షణ మనందరి బాధ్యత అని ప్రతి పాఠశాల, కళాశాల, హాస్టల్స్, ఇంట్లో పిల్లలు క్షేమంగా ఉండాలన్నారు. కాకినాడ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, పడాల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వేచ్ఛ ఫర్ లిటిల్ బర్డ్స్ పేరుతో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ఒకటి నుంచి ఏడో తరగతి విద్యార్థినిలకు ప్రైవేట్ పార్ట్స్, సేఫ్ టచ్, అన్ సేఫ్ టచ్, సేఫ్టీ రూల్స్, బుల్లియింగ్, పోక్సో చట్టం, ఇంటర్నెట్ సేఫ్టీ వంటి అంశాలను పర్సనల్ సేఫ్టీ ఎడ్యుకేషన్ మాడ్యూల్ ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# పింఛన్ లకు ఆద్యుడు నకారా



**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** పింఛన్లకు ఆద్యుడు డీ.ఎస్.డి.ఎన్. నకారా ధన్యజీవి అని ఏపీ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కె.పద్మనాభం అన్నారు. డిఎస్. నకారా 112వ జయంతి సందర్భంగా స్థానిక పెన్షనర్స్ భవన్ లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నకారా కృషితో నేడు పింఛనుదారులందరు మూల వేతనంలో 50శాతం పింఛన్ పొందుతూ సంఘంలో గౌరవ ప్రదంగా జీవించగలుగుతున్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నూకరాజు,కోశాధికారి వి.శేషగిరి,వెంకటరావు, భాస్కరరావు, పలువురు పింఛను దారులు పాల్గొన్నారు.

# కాకినాడలో ఉగ్గిస్ రెస్టారెంట్ ప్రారంభం



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ రూరల్ రెండవ డివిజన్ హెచ్.పీ గ్యాస్ కంపెనీ వద్ద నూతనం గా ఏర్పాటు చేయబడ్డ ఉగ్గిస్ రెస్టారెంట్ ప్రారంభించిన కాకినాడ రూరల్ గ్రామీణ శాసనసభ్యులు పంతం నానాజీ బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పివిఎన్ మాధవ్ బిజెపి జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఎమ్మెల్యే నానాజీ మాట్లాడుతూ భోజనం విషయంలో మన తెలుగింటి సాంప్రదాయాలు మరవకుండా పాత రుచుల్ని కొత్తగాపరిచయం చేయడం ఎంతో కృషి చేసిన యువ దంపతులను అభినందించారు. పీవీఎన్ మాధవ్,బిక్కిన విశ్వేశ్వర రావు మాట్లాడుతూ తోట చరణ్ దంపతులు ఉగ్గిస్ రెస్టారెంట్ సక్సెస్ ఫుల్ నడుపుతారని మంచి ఆహారం ఇవ్వాలనికోరారు అనంతరం వచ్చిన అతిథులకు సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తోట నాయుడు, పైడా కృష్ణ మోహన్, రాష్ట్ర తెలుగు దేశం పార్టీ కార్యదర్శి వాసిరెడ్డి ఏసుదాసు, మాజీ ఎక్స్ కార్పొరేటర్ పారాబత్తుల లోవబాబు, కుటుంబ సభ్యులు బంధువులు మిత్రులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

### అగ్ని బాధితులకు సాయమందించిన
# ఎన్.డి.ఏ. శ్రేణులు



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం గొంధికొత్తపల్లి గ్రామంలో ఇటీవల కాలంలో జరిగిన అగ్ని ప్రమాదంలో ఇండ్లు కాలిపోయి సర్వం కోల్పోయిన రెండు కుటుంబాలకు నియోజకవర్గం ఎన్.డి.ఏ. పార్టీల శ్రేణులు ఇతోధికంగా ఆదుకున్నాయి. గొనగాల పార్వతి, పల్లా లోవతల్లికి చెందిన రెండు ఇళ్లు ఇటీవల విద్యుత్ఘాతంతో దగ్ధం అయ్యాయి. వీరికి ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆదేశాల మేరకు ఒక్కొక్క కుటుంబానికి 25 కిలోల బియ్యం, దుప్పట్లు, రూ. 5,000 చొప్పున నగదును ఆర్థిక సహాయంగా ఎన్డిఏ శ్రేణులు అందించారు. అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయి నిరాశ్రయులైన వారిని ఎన్.డి.ఏ. ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టి.ఎన్.టి.యు.సి. ఉపాధ్యక్షుడు వెన్నా శివ, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాల చిరంజీవి యువత అధ్యక్షుడు మేడిశెట్టి సూర్య కిరణ్,ఊజిల్లా జనసేన పార్టీ ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యులు కరణం సుబ్రహ్మణ్యం, భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి సింగిలిదేవి సత్తిరాజు, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువజన సంఘం అధ్యక్షుడు కీర్తి వెంకట సుభాష్, నియోజకవర్గ సిబిఎన్ ఆర్మీ కో ఆర్డినేటర్ యాళ్ళ జగదీష్, నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పర్వత సురేష్, శంఖవరం మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు బద్ధి రామారావు, ప్రధాన కార్యదర్శి ఉల్లి వీరభద్రరావు, శంఖవరం మండల జనసేన పార్టీ అధ్యక్షుడు గాబు సుభాష్, ఉపాధ్యక్షుడు తలపంటి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

### జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియను సక్రమంగా
# నిర్వర్తించటానికి సహకరించండి
## అధికారులను ఆదేశించిన జాయింట్ కలెక్టర్



**కాకినాడ కలెక్టరేట్, విశ్వం వాయిస్ న్యూస్ :** రబీ 2024-25 సీజనులో రైతులు పండించిన ధాన్యాన్ని రైతు సేవా కేంద్రాల ద్వారా సేకరించడం జరుగుతుందని, ఈ ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా జరిగేందుకు అధికారులు అవసరమని చర్యలు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. మంగళవారం కాకినాడ కలెక్టరేట్ విధాన గౌతమి సమావేశ మందిరంలో జిల్లా పౌరసరఫరాల సంస్థ ఆధ్వర్యంలో కాకినాడ, పెద్దాపురం డివిజన్ పరిధిలోని రైతు సేవా కేంద్రాల్లో ధాన్యం సేకరణ ప్రక్రియలో పాల్గొంటున్న సాంకేతిక నిపుణులు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, హెల్పర్లు, వెహికల్ మూమెంట్ అధికారులు, కస్టోడియన్ అధికారులకు, మండల వ్యవసాయ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జేసీ రాహుల్ మీనా హాజరై సిబ్బందికి ధాన్య సేకరణ ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జేసీ రాహుల్ మీనా మాట్లాడుతూ జిల్లాలో రబీ సీజన్లో రైతుల నుంచి ధాన్యం సేకరణకుగాను 225 ధాన్యము కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన సాంకేతిక నిపుణులు, డేటా ఎంట్రీ అపరేటర్లను నియమించడం జరిగిందన్నారు. ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా సాగేందుకు కస్టోడియన్ అధికారులను కూడా నియమించడం జరిగిందని జేసీ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సాధారణ రకం క్వింటాకు రూ.2,300, ఏ గ్రేడ్ కు రూ.2,320 మద్దతు ధరగా ప్రకటించిందన్నారు. కనీస మద్దతు ధర కంటే తక్కువగా రైతులు ఎవరు ధాన్యం అమ్ముకోకుండా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ అంతా ఆన్ లైన్ లో జరుగుతుందని, మధ్యవర్తులు దళారుల బారినబడి రైతులు నష్టపోకుండా చూడాలన్నారు. ప్రధానంగా ధాన్యం రైతులను దగ్గర నుంచి రైస్ మిల్లులకు తరలించే ప్రక్రియలో అవసరమైన రవాణా, హమాలీలు, గోనె సంచులను రైతే ఏర్పాటు చేసుకున్నట్లయితే ధాన్యం సొమ్ముతో పాటు ఈ ఖర్చులు కూడా వారి ఖాతాలో ప్రభుత్వం జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ రబీ సీజన్ నుంచి రైతులు తమ పంటను అమ్మకం కోసం రైతు సేవా కేంద్రాలకు వెళ్ళనవసరం లేకుండా 7337359375 వాట్సాప్ నెంబర్ ద్వారా రైతే నేరుగా షెడ్యూలింగ్ చేసుకునే అవకాశం కల్పించడం జరిగిందన్నారు. రైతులు ఈ సదుపాయాలను వినియోగించుకునే విధంగా చూడాలన్నారు. రైస్ మిల్లు నుంచి వచ్చే గోన సంచులపై సదరు మిల్లుల కోర్టు ముద్రించి ఇవ్వబడుతుందన్నారు. జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియ సక్రమంగా సాగేందుకు సిబ్బంది సమన్వయంతో పనిచేసి, రైతులు ఇబ్బంది పడకుండా చూడాలని జేసీ రాహుల్ మీనా సూచించారు.

సమావేశంలో జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ ఎం. దేవుల నాయక్, డీఎస్వో సత్యనారాయణ రాజు, ఇతర పౌరసరఫరాల శాఖ సిబ్బంది అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ పార్కులో త్వరలోనే వాకింగ్ ట్రాక్ ఏర్పాటు



**రాజమహేంద్రవరం,విశ్వంవాయిస్ న్యూస్ :** స్థానిక 9వ డివిజన్ జెఎన్ రోడ్డులోని ఏకేసీ కళాశాల పక్కన ఉన్న డాక్టర్ నందమూరి తారక రామారావు పార్కులో త్వరలోనే వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడం జరుగుతుందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం సాయంత్రం ఆయన స్థానిక టీడీపీ నాయకులతో కలిసి ఆ పార్కును సందర్శించారు. పార్కు కమిటీ సభ్యులు,స్థానిక ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఉన్న ప్రధాన ద్వారంతో పాటు పార్కునకు ఉత్తరం వైపు నుంచి కూడా పార్కులోకి ప్రవేశించేందుకు అవకాశం కల్పించాలని, పార్కు గోడ ఎత్తును పెంచాలని, వాకింగ్ ట్రాక్ నిర్మించాలని ఆయనను కోరారు. పార్కు కమిటీ వారు విన్నపాలపై ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సానుకూలంగా స్పందించారు. ఉత్తరం వైపున ఒక రోలింగ్ గేటు ఏర్పాటు చేయాలని, పార్కు గోడను రెండున్నర అడుగుల ఎత్తు పెంచాలని, పార్కులో వాకింగ్ ట్రాక్ నిర్మాణం చేపట్టాలని నగర పాలక సంస్థ అధికారులకు సూచించారు. సాధ్యమైనంత త్వరలోనే ఆ పనులు పూర్తి చేయాలన్నారు. అనంతరం అక్కడి నుంచి బయలుదేరి బాలమురళీకృష్ణ పార్కు పక్క రోడ్డులో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం పనులను పరిశీలించారు.

# వేధింపులు తాళలేక వ్యక్తి ఆత్మహత్యాయత్నం



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఇల్లు నిర్మించుకునే సమయంలో చుట్టుపక్కల మహిళలు వేధింపులు తాళలేక ఒక వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్న సంఘటన రాజమహేంద్రవరం రూరల్ కాతేరులో చోటుచేసుకుంది. కాతేరు గ్రామానికి చెందిన కొమ్ము చిన్ని అనే బాధితుడు తన సొంత స్థలంలో ఇల్లు నిర్మించుకునేందుకు , సెంట్రింగ్, సిమెంటు, ఐరన్ నిర్మాణ సామాగ్రి సిద్ధం చేసుకుని సోమవారం మధ్యాహ్నం భవన నిర్మాణ కార్మికులతో ఇంటి స్లాబ్ పని చేస్తుండగా పరిసర ప్రాంతాలలో నివసిస్తున్న కొంత మంది మహిళలు కొమ్ము చిన్ని ఇంటిపై దాడి చేసి సెంట్రింగ్ మిల్లర్ పై కూర్చుని దుర్భాషలాడుతూ ఇంటి పని చేయిస్తే రేప్ కేస్ పెట్టిస్తామని బెదిరింపులకు గురిచేసి ఇంటిపని ఆపేసారని బాధితుడి కుమారులు కొమ్ము వివేక్ నంద, కొమ్ము స్పందన ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల వేధింపులు తట్టుకోలేక తన తండ్రి మనస్థాపానికి గురై ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు.



### ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి

# ఉత్సవ ర్యాలీ జయప్రదం చేయాలి

**అంబేద్కర్ స్ఫూర్తివంతమైన జీవితాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి**

**ర్యాలీకి సంబంధించిన పోస్టర్ స్టిక్కర్లు ఆవిష్కరణ**

**ఆస్క్ వ్యవస్థాపకులు డాక్టర్ గుబ్బల రాంబాబు,మాజీ కార్పొరేటర్ అజ్జరపు వాసు**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి,భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఈనెల 14వ తేదీన అంబేద్కర్ సేవా కేంద్రం(ఆస్క్) ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఉత్సవ ర్యాలీని నిర్వహిస్తున్నట్లు ఆస్క్ వ్యవస్థాపకులు, స్వర్ణాంధ్ర నిర్వాహకులు డాక్టర్ గుబ్బల రాంబాబు వెల్లడించారు.స్థానిక వారి మార్కెట్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ జయంతి ఉత్సవా ర్యాలీ కి సంబంధించిన పోస్టర్లు కరపత్రాలు స్టిక్కర్లు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గుబ్బల రాంబాబు మాట్లాడుతూ అంబేద్కర్ స్ఫూర్తిని, సిద్ధాంతాలను ఇంటింటికి తీసుకువెళ్ళాలన్న ఉద్దేశంతో అంబేద్కర్ సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆస్క్ ద్వారా గత ఐదేళ్ళగా అంబేద్కర్ జయంతి ఉత్సవ ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు. భారత దేశ చరిత్రను గనుక మనం చూస్తే కోట్లాడి మంది నిమ్న జాతులు, బడుగు, బలహీన వర్గాలు, పేద వర్గాల కొరకు తన జీవితాన్ని త్యాగం చేసిన మహాశయుడు అంబేద్కర్ మాత్రమేనన్నారు. అంబేద్కర్ రాజ్యాంగంలో దేశంలోని పౌరులు అందరికీ హక్కులను కల్పించారన్నారు. దేశంలో పౌరుల హక్కుల కొరకు పోరాడిన వారందరూ వివక్షతకు గురైన వారేనని గుర్తు చేశారు. అంబేద్కర్ స్ఫూర్తివంతమైన జీవితాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. చదువు విలువ ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని, ఒక ఇంటిలో ఒక్క విద్యావంతుడు ఉన్నా ఆ కుటుంబం అభివృద్ధి చెందుతుందన్నారు.అంబేద్కర్ స్ఫూర్తిని ప్రతి ఒక్కరిలో నింపే ఉద్దేశంతో అంబేద్కర్ 134వ జయంతి మాసోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. ఏప్రిల్ 14వ తేదీ సాయంత్రం 3 గంటలకు క్వారీ మార్కెట్ వద్ద పార్లమెంట్ నమూనాలోని అంబేద్కర్ విగ్రహం నుండి గోకవరం బస్టాండ్ వద్దగల అంబేద్కర్ విగ్రహం వరకు అంబేద్కర్ జయంతి ఉత్సవ ర్యాలీ జరుగుతుందని తెలిపారు. మాజీ కార్పొరేటర్ అజ్జరపు వాసు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక జాతి నాయకుడు కాదని ఆయనను జాతీయ నాయకుడిగా గుర్తించాలని కోరారు. అంబేద్కర్ సేవా కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంబేద్కర్ జయంతి ఉత్సవ ర్యాలీలో పాల్గొనేందుకు 3 గంటలకు క్వారీ మార్కెట్ సెంటర్ వద్దకు తీన్ మార్లు, జెండాలతో బయలుదేరి రావాలని పిలుపునిచ్చారు. పార్టీలకు అతీతంగా ఈ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ ర్యాలీ గోకవరం బస్టాండ్ వద్దగల అంబేద్కర్ కాంస్య విగ్రహం వద్దకు చేరుకుని అక్కడ అంబేద్కర్ మహాశయునికి నివాళులు అర్పించడం జరుగుతుందన్నారు. ఈ ర్యాలీలో పార్టీలకు అతీతంగా యావన్మంది పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

### అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని

# ముగ్గుళ్లలో మెగా క్రికెట్ టోర్నమెంట్



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** సీతానగరం మండలంలో ముగ్గళ్ళ గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని మండల బిజెపి నాయకుడు మట్టాడి వెంకటరమణ ఆధ్వర్యంలో మెగా క్రికెట్ టోర్నమెంట్ గోదావరి విగ్రహ మాత సమీపంలో ఈ నెల 7 నుండి 14 వరకు మొదలైంది. గ్రామీణ విద్యార్థుల యువతను ఉత్సాహపరిచేందుకు ఈ పోటీలు నిర్వహించడం మంచి తరుణమని సిపిఐ ఎంఎల్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు పదివేల రూపాయలను ఈ టోర్నమెంట్ కమిటీకి విరాళంగా అందజేశారు. క్రీడలతో మానసిక వికాసం కలుగుతుందని యువత అన్ని రంగాల్లో రాణిస్తూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలని క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండాలని కూటమి నాయకులు హెడ్ అండ్ టాస్ వేసి ఈ క్రికెట్ను ప్రారంభించి తొలుత కూటమి నాయకులు టికెట్ను ఆడి సందడి చేశారు. ఈ సందర్భంగా మట్టాడి వెంకటరమణ తెలియజేస్తూ నిర్వహించిన క్రికెట్ పోటీలు అనంతరం విజేతలకు మొదటి బహుమతిగా క్రికెట్ కప్ తోపాటుగా 20వేల నగదు ఇవ్వడం జరుగుతుందని,రెండవ విజేతకు పదివేల రూపాయల నగదును బహుమతిగా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ప్రతి మ్యాచ్ 12 ఓవర్లతో ముగుస్తుందని రోజుకు నాలుగు జట్లు మాత్రమే ఈ క్రికెట్ పోటీలో పాల్గొంటారని అన్నారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం వరకు మాత్రమే ఈ పోటీ జరుగుతుందని తెలిపారు. ఈనెల 14వ తారీఖున గెలుపొందిన ప్రథమ,ద్వితీయ జట్టులకు రాజమండ్రి పార్లమెంట్ ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరి,రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ,సిపిఐ ఎంఎల్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు,రాజమహేంద్రవరం ఎమ్మెల్సీ సోము వీర్రాజు,రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి,రాజానగరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి నీరుకొండ వీరన్న చౌదరి, రాజానగరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు పెందుర్తి అభిరామ్,బిజెపి స్టేట్ నాయకులు ఏపీఆర్ చౌదరి,ఎక్స్ ఆర్మీ, దళిత నాయకుడు దాసి వెంకటరావు,బిజెపి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, ముగ్గళ్ళ గ్రామ సర్పంచ్ గెడ్డం తిమ్మారావు చేతుల మీదుగా విజేతలుగా నిలిచిన వారికి ఈ బహుమతులను అందజేయడం జరుగుతుందని వెంకట రమణ అన్నారు. ఈ క్రికెట్ టోర్నమెంట్లలో పాల్గొనేందుకు మరింత సమాచారం కోసం 8978688852 గల ఫోన్ నెంబర్ను సంప్రదించవచ్చునని రమణ అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షురాలు రాపాక వెంకటలక్ష్మి,మద్దాల కొండలరావు, పలువురు బిజెపి నాయకులు,కూటమి ముగ్గళ్ళ నాయకులు,గ్రామ పెద్దలు,జనసేనా నాయకులు రుద్రం నాగేశ్వరరావు,తోలేటి బాబు,మిర్తిపాడు ప్రసాద్ యాదవ్,క్రికెట్ కమిటీ గోలి ధర్మారావు,రాయుడు కిషోర్,పండు వెంకటరమణ,బచ్చుల నాని,బచ్చుల తరుణ్,పెనుగుల మధు,అరవింద్,మురళి,బి మధు,ఎం ప్రసాద్,ఎం రవి,చెల్లూరి దిలీప్,కాశీ చిన్న శ్రీను పలు గ్రామాలకు చెందిన యువత పాల్గొన్నారు.

### కష్టపడి పనిచేసే కార్యకర్తకు

# పార్టీలో గుర్తింపు ఉంటుంది

**ఎమ్మెల్సీ సోము వీర్రాజుకు రాజమండ్రిలో ఘనస్వాగతం... నగరంలో బిజెపి శ్రేణులు, అభిమానులు భారీ ర్యాలీ**

**అభినందన సత్కార సభలో కేంద్ర మంత్రి,రాష్ట్ర మంత్రి, ఎమ్మెల్యేలు, ప్రముఖులు హాజరు**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్న్యూస్ :** పార్టీలో కష్టపడి పనిచేసే సామాన్య కార్యకర్తకు మంచి గుర్తింపు వస్తుందనడానికి సోము వీర్రాజు నిదర్శనమని కేంద్ర భారీ పరిశ్రమల సహాయ మంత్రి భుపతిరాజు శ్రీనివాస్ వర్మ అన్నారు. ఆయనకు రెండోసారి ఎమ్మెల్సీ కావడం రాష్ట్రంలోని కార్యకర్తలందరికీ ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఎవరికి వారు తామే ఎమ్మెల్సీ అయ్యామన్న భావనతో ఉన్నారన్నారు. భారతీయ జనతా పార్టీ నుంచి రెండోసారి ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యుడుగా ఎన్నికైన బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర పూర్వ అధ్యక్షులు సోము వీర్రాజుకి స్థానిక మంజీరా ఫంక్షన్ హాల్ లో మంగళవారం అభినందన సభ నిర్వహించారు. తొలుత కోటిపల్లి బస్టాండ్ నుండి హోటల్ మంజీరా వరకు భారీ ర్యాలీగా మంజీరకు చేరుకున్నారు. తూర్పు గోదావరి జిల్లా బిజెపి అధ్యక్షుడు ఫిక్కి నాగేంద్ర అధ్యక్షతన జరిగిన ఈ సభలో కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ ఎమ్మెల్సీ కోసం చాలామంది ప్రయత్నాలు చేసినప్పటికీ వీర్రాజుకి ఇస్తే తమకు అభ్యంతరం లేదని చెప్పడం గొప్ప విషయమన్నారు.తాను కేంద్రమంత్రి కావడానికి ప్రేరణ, స్ఫూర్తి సోము వీర్రాజు అని చెప్పడానికి ఏమాత్రం సందేహించనని అన్నారు. కార్యకర్తలను అవసరమైనపుడు ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా, ఎమ్మెల్సీగా చేయడం బిజెపి గొప్పతనమన్నారు. ఇక్కడున్నవాళ్లలో చాలామంది రాబోయే రోజుల్లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ అయ్యే అవకాశాలు ఉంటాయని కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ భరోసా ఇచ్చారు. బీజేపీలో పైరవీలకు ఆస్కారం ఉండదని కార్యకర్తలు గ్రహించి, కష్టపడి పనిచేయడం అలవర్చుకోవాలని ఆయన సూచించారు. వీర్రాజు భవిష్యత్తులో మరిన్ని శిఖరాలకు ఎదగాలని ఆయన ఆకాంక్షిస్తూ, అభినందనలు తెలిపారు.

కోరిక కంటే కమిట్మెంట్ ముఖ్యం :దేశం కోసం పనిచేసే సంస్థ బిజెపి : – సోము వీర్రాజు

పార్టీలో కార్యకర్తలకు కోరికలు ఉండడం సహజమని అయితే అంతకన్నా కమిట్ మెంట్ ముఖ్యమంత్రి సోమువీర్రాజు అన్నారు. నాకు భగవంతుడు ఒక అవకాశం కల్పించాడు, సంస్థ కూడా అవకాశం





కల్పించింది. నాకు ఇది చాలు. నేను మంత్రి అవ్వాలంటే 2014లో సీటు ఇచ్చినపుడే అయ్యేవాడిని. అప్పటి పరిస్థితుల్లో పశ్చిమ గోదావరిలో తాడేపల్లి గూడెం అసెంబ్లీ, నరసాపురం పార్లమెంట్ కూడా గెలవాలంటే నేను రాజమండ్రి నుంచి పోటీ చేయడం భావ్యంకాదని భావించి పొత్తులో సీటు కేటాయించిన చంద్రబాబుకి చెప్పి,డా ఆకుల సత్యనారాయణకు సీటు కేటాయించాం.ఎప్పటికైనా ప్రపంచంలో భారతదేశాన్ని అగ్రగామిగా నిలబెట్టడానికి పనిచేస్తున్న సంస్థ బిజెపి. ఇది ఒక పార్టీ అనే కంటే సంస్థ గానే చూడాలి. అధికారం కోసం కాకుండా అభివృద్ధి కోసం, ఒక గురుతరమైన బాధ్యత, లక్ష్యం కోసం పనిచేసే పార్టీ ఇది' అని సోము వీర్రాజు వివరించారు. ఆరోజుల్లో అధికారం లేకున్నా, అధికారంలోకి వస్తుందన్న ఆశ లేకున్నా మన పెద్దలు పార్టీ కోసం, దేశం కోసం పని చేశారని ఆయన చెబుతూ ఈవేళ అధికారంలో ఉన్నామని,ఎన్నో సౌకర్యాలు, లక్ష్యాలు, సంకల్పాలు ఉన్నాయని, అటువంటి ఎంత గొప్పగా పనిచేయవచ్చో ఆలోచన చేయాలనీ ఆయన సూచించారు. రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ హాజరై, వీర్రాజుని అభినందించారు. పశ్చిమ గోదావరి జిల్లా బిజెపి అధ్యక్షురాలు శ్రీదేవి, కోనసీమ జిల్లా అధ్యక్షుడు అడబాల సత్యనారాయణ, ఎమ్మెల్యేలు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, సుజనాచౌదరి, మాజీ ఎమ్మెల్సీ, మాధవ్, విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఎం అయ్యా జి వేమా, అంబికా కృష్ణ, రాష్ట్ర పార్టీ క్రమశిక్షణ సంఘం చైర్మన్ పాకా సత్యనారాయణ,రాష్ట్ర ఉపాధ్యక్షులు వేటుకూరి సూర్యనారాయణ రాజు, రేలంగి శ్రీదేవి, ముళ్ళపూడి రేణుక, నిర్మల, జిల్లా మాజీ ప్రెసిడెంట్ బొమ్ముల దత్తు, రామసేన అధ్యక్షుడు కంబాల శ్రీనివాసరావు, విక్రమ్ కిషోర్, తదితరులు వేదికపై ఆసీనులయ్యారు. పలువురు మాట్లాడుతూ సోము వీర్రాజు కమిట్మెంట్ గల కార్యకర్త అని కొనియాడారు. అనంతరం వీర్రాజు ఘనంగా సత్కరించారు. పలువురు పూలమాలలతో ముంచెత్తారు. వివిధ రంగాల ప్రముఖులు అభినందించారు. పార్టీ నాయకులు గరిమెళ్ళ చిట్టిబాబు, పైలా సుబ్బారావు, అడబాల రామకృష్ణ, ఎపిఆర్ చౌదరి, వాడ్రేవు అలివేలు, నర్సిపల్లి హారిక, నీరుకొండ వీరన్న చౌదరి, యెనుముల రంగబాబు, కురగంటి సతీష్, యానాపు ఏసు, మోది సత్తిబాబు, బూర రామచంద్రరావు, డా అనురాధ, పేరిచర్ల సూర్య ప్రభావతి, కరుటూరి శ్రీనివాసరావు, రొంగల గోపి, ఆకుల శ్రీధర్, వీరా వీరాంజనే యులు, పన్నాల లక్ష్మి సంతోషి పిచ్చుక రాంబాబు, పడాల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు. పాతతరం కార్యకర్తలు కూడా వివిధ ప్రాంతాల నుంచి హాజరయ్యారు.

# నగరంలో వీధికుక్కల నివారణకు చర్యలు

**పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**

**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** రాష్ట్రంలో వీధి కుక్కల దాడిలో బాలుడు మరణించిన సంఘటనపై ప్రభుత్వం అప్రమత్తమైందని ఇకపై ఇలాంటి దురదృష్టకర సంఘటనల జరగకుండా మున్సిపల్, వైద్య శాఖ మంత్రులు సమన్వయంతో తక్షణ చర్యలు చేపట్టారని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. రాజమండ్రిలో వీధి కుక్కల బెడద లేకుండా ఇప్పటికే తగు చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. తిలక్ రోడ్డులోని తన కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ రాజమండ్రిలో 20 వేల కుక్కలు ఉన్నాయని, వాటిలో 13 వేల కుక్కలకు ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్లు యాంటీ రేబిస్ ఇంజెక్షన్లు చేయించినట్లు నగర పాలక సంస్థ ఆరోగ్యం విభాగం అధికారులు రికార్డెడ్ గా చెబుతున్నారని అన్నారు. క్వారీ ప్రాంతంలో ఉన్న ఎ.వి.సి సెంటర్ ద్వారా రోజుకు 15 కుక్కలకు ఆపరేషన్లు చేసేవారని, కూటమి ప్రభుత్వం వచ్చాక తాను చొరవ తీసుకుని అవసరమైన పరికరాలు ఏర్పాటు చేయడంతో ప్రస్తుతం రోజుకు 50 కుక్కలకు ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్లు, యాంటీ రేబిస్ ఇంజెక్షన్లు చేసే అవకాశం ఉందని ఆయన వివరించారు. రాజమండ్రి నగర్ ప్రజలు వీధి కుక్కల గురించి ఆందోళన చెందనవసరం లేదని వాటి నివారణకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ



ఇచ్చారు. పిల్లలు బయటకు వెళ్ళినప్పుడు తలిదండ్రులు అప్రమత్తంగా ఉండి వారిపై ఓ కన్నేసి ఉంచాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు కోరారు. ఏయే వార్డుల్లో వీధి కుక్కలు అధికంగా ఉన్నాయో గమనించి వాటి సంఖ్య పెరగకుండా ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్లు, యాంటీ రేబిస్ ఇంజెక్షన్లు చేయించేందుకు అన్ని చర్యలు అధికారులు తీసుకునేలా ఏర్పాట్లు చేసినట్లు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. నగరంలో పందుల బెడద లేకుండా కూడా తగు చర్యలు చేపడతామని చెప్పారు. 51 మంది పందులు పెంపకందారులు ఉన్నారని, ఆదిరెడ్డి భవాని ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో వారందరిని ఒప్పించి నగరం శివారు ప్రాంతాలకు తరలించేలా చర్చలు జరిపామని,కాని నాటి వైసీపీ ప్రభుత్వం సరిగా స్పందించలేదని దాంతో వారికి తమపై కూడా నమ్మకం పోయిందని చెప్పారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినందున పందుల సమస్యకు పరిష్కారం చూపిస్తామని ఆయన హామీ ఇచ్చారు. నగరంలో ప్రైవేటు ఆసుపత్రి వద్ద రోడ్డుమీద వాహనాలు పార్కింగ్ చేయడంతో ట్రాఫిక్ ఇబ్బందులు కలుగుతున్నాయని, కొన్ని ఆసుపత్రులకు సెల్లార్లు లేవని ఓ విలేకరి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ దృష్టికి తీసుకు రావడంతో ఈ సమస్య పరిష్కారానికి రోడ్లు వెడల్పు చేసే కార్యక్రమం చేపడతామని చెప్పారు. సీఎం సహాయ నిధి ద్వారా 79 మందికి రూ. కోటి 20 లక్షలు అందచేశామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. గతంలో వైసీపీ పాలనలో రాజమండ్రి సిటీలో ఒక్కరికీ కూడా సీఎం సహాయ నిధి ద్వారా సహాయం చేయలేదని విమర్శించారు. ఇటీవల లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్ శస్త్రచికిత్సకు రూ.25 లక్షలు కావాలని ఒకరు వచ్చారని దీనిపై సీఎం సహాయ నిధి ద్వారా రూ.10 లక్షలు (ఎల్ఓసి) మంజూరు చేశారని చెప్పారు. ఈ విషయంలోస్పందించి సాయం చేయడానికి ముందుకు వస్తున్న సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రి నారా లోకేష్ కు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా సుమారు 60 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని అవి కూడా త్వరలో మంజూరు అవుతాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు. మీడియా సమావేశంలో మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ వినూత్న, ఏబిసి సెంటర్ ప్రాజెక్ట్ ఇంచార్జ్ డాక్టర్ అరుణ దేవి, ఎక్సిక్యూటివ్ ఇంజినీర్ షేక్ మాదర్సా అలీ, అసిస్టెంట్ ఇంజినీర్ జి షర్మిల పాల్గొన్నారు.


మరిన్ని వార్తా విశేషాలకై... www.viswamvoice.com

## జీతాలివ్వకుంటే భిక్షాటనే
## తుళ్లూరులో పారిశుధ్య కార్మికుల నిరసన



**తుళ్లూరు, విశ్వంవాయిస్ న్యూస్** పెండింగ్ జీతాలు చెల్లించకుంటే కుటుంబాలతో కలిసి విజయవాడలో భిక్షాటనకు రాజధాని అమరావతి ప్రాంత పారిశుధ్య కార్మికులు సిద్ధంగా ఉన్నారని రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు స్పష్టం చేశారు. ఫిబ్రవరి, మార్చి నెల జీతాలు చెల్లించలేదని, కార్మికులు ఎలా బతకాలని ప్రశ్నించారు. ఈ అంశంపై సోమవారం రాజధాని ప్రాంతాల్లో పారిశుధ్య కార్మికులు నిరసనలు చేపట్టారు. ఇందులో భాగంగా తుళ్లూరు, అనంతవరం, మంగళగిరి మండలం నవులూరు, ఎర్రబాలెం, నిడమర్రు, బేతపూడి నిరసనల్లో రవి మాట్లాడుతూ జీతాలు రాక కార్మికులు అర్ధాకలితో అలమటిస్తున్నా పాలకులు, అధికారులు పట్టించుకోరా? అని నిలదీశారు. వేసవి తీవ్రత పెరుగుతున్న దష్ట్యా కార్మికులకు రక్షణ పరికరాలు ఇవ్వాలని, తెల్ల టోపీలు, కాటన్ టవల్స్, తాగునీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేయాలన్నారు. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో పారిశుధ్య కార్మికులకు ఇస్తున్న విధంగా ఇక్కడి వారికీ రూ.21 వేలు జీతం ఇవ్వాలన్నారు. నాయకులు ఎం.భాగ్యరాజు, ఒ.రామారావు, టి.ఆదిలక్ష్మి, ఏడుకొండలు, శివకోటి, మేరీ, నాగమణి, శివ నాగేంద్రం, రజిని, శిరీష పాల్గొన్నారు.

# కుక్కల బెడదపై కౌన్సిల్‌లో గలభా టిడిపి, వైసిపి కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం

**గుంటూరు, విశ్వంవాయిస్ న్యూస్**

గుంటూరు నగరపాలక సంస్థ ప్రత్యేక సమావేశంలో కుక్కల బెడదపై విస్తృతంగా చర్చించారు. సమావేశానికి ఇన్‌ఛార్జి మేయర్ సజీల అధ్యక్షత వహించారు. సమావేశం ప్రారంభం కాగానే టిడిపి, వైసిపి సభ్యులు ఆదివారం స్వర్ణ భారతి నగర్‌లో కుక్కల దాడిలో బాలుడు ఐజాక్ మృతి ఘటనను ప్రస్తావించి చర్చకు పట్టుబట్టారు. చర్చ ప్రారంభం ముందు బాలుడి మృతికి సమావేశం ఒక్క నిమిషం మౌనం పాటించింది. గుంటూరులో కొంత కాలంగా నిలిచిపోయిన కుక్కల నియంత్రణను తిరిగి ప్రారంభించామని, మంగళవారం ఈ చర్యలు వేగవంతం చేస్తామని కమిషనర్ పి.శ్రీనివాసులు వివరణిచ్చారు. అధికారులు తీసుకుంటున్న చర్యలపై చర్చకు డిప్యూటీ మేయర్ డైమండ్‌బాబు పట్టుబట్టారు. టిడిపి, జనసేన సభ్యులు మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా కుక్కల నియంత్రణకు చర్యలు చేపట్టలేదని, వైసిపి ప్రభుత్వం ఒక్కరోజు కూడా ఈ అంశంపై దృష్టి సారించలేదని కార్పొరేటర్లు సాంబిరెడ్డి, స్మితా పద్మజ, వేముల పల్లి శ్రీరాం ప్రసాద్, వరప్రసాద్, చిష్టి తదితరులు ఆరోపించారు. దీంతో సమావేశంలో కాసేపు గందరగోళంతోపాటు టిడిపి, వైసిపి సభ్యుల మధ్య వాగ్వాదం తలెత్తింది. కుక్కలను ఎప్పటిలోగా నియంత్రిస్తారో చెప్పాలని అన్ని పార్టీల కార్పొరేటర్లు పట్టుబట్టారు. ప్రస్తుతం నగరంలో 31,389 కుక్కలు ఉన్నట్టు గుర్తించామని, వీటిల్లో నాలుగు వేల వరకు సంతాన నియంత్రణ ఆపరేషన్లు చేశామని, మిగతా వాటికి డిసెంబరులో పూర్తి చేస్తామని పశు వైద్య అధికారి వెంకటేశ్వరరావు వెల్లడించారు. కుక్కలు కరిచి చనిపోయిన ఘటన ఇది రెండోదని, నిత్యం పదుల సంఖ్యలో ఆస్పత్రుల పాలవుతున్నారని డైమండ్ బాబు అన్నారు. టిడిపి కార్పొరేటర్ స్మిత పద్మజ మాట్లాడుతూ గత కొన్ని సమావేశాల్లో తాను కుక్కల బెడద గురించి మాట్లాడినా చర్యలు



తీసుకోలేదన్నారు. జనసేన సభ్యులు సంకురు శ్రీనివాసరావు మాట్లాడుతూ తాను నాలుగేళ్లుగా ప్రతి సమావేశంలోనూ ప్రస్తావిస్తున్నా అధికారులు కాలయాపన చేశారని అన్నారు. ఈ అంశంపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి కుక్కల నియంత్రణను అడ్డుకుంటున్న జంతు ప్రేమికులను కూడా సమావేశానికి పిలవాలని కార్పొరేటర్లు సంకురు శ్రీనివాసరావు, ఈచంపాటి ఆచారి, ఇ.వరప్రసాద్, బూసి రాజలత తదితరులు డిమాండ్ చేశారు. కుక్కలకు సంతాన నియంత్రణ సరిగా చేయని కారణంగానే పునర్ ఉత్పత్తి అధికంగా జరుగుతోందని అచ్చాల వెంకటరెడ్డి ఆరోపించారు. కేవలం చెవికి ట్యాగ్ వేసి ఆపరేషన్లు చేస్తున్నట్టు నమోదు చేస్తున్నారని ఆరోపించారు. త్వరలో కుక్కల నియంత్రణపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తామని ఇన్‌ఛార్జి మేయర్ సజీల హామీ ఇచ్చారు. ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం మాట్లాడుతూ కుక్కలను పట్టుకునేందుకు వెళ్లిన కార్పొరేషన్ ఉద్యోగిపై దాడి చేసిన జంతు ప్రేమికుడు సురేష్‌పై తక్షణం చర్యలు తీసుకోవాలన్నారు. తనకు సిఎం ఆఫీసు నుంచి ఫోన్ వచ్చిందని, అక్కడి సమీక్షకు వెళ్తున్నానని చెప్పి కమిషనర్ పి.శ్రీనివాసులు సమావేశం మధ్యలో వెళ్లిపోగా అదనపు కమిషనర్ చల్లా ఒబులేసు ఆధ్వర్యంలో అధికారులు చర్చల్లో పాల్గొన్నారు. బడ్జెట్‌ను వ్యతిరేకించిన వైసిపి%౦%ా% ఆమోదించిన టిడిపినగర పాలక సంస్థ బడ్జెట్‌ను ఇన్‌ఛార్జి మేయర్ సజీల ప్రవేశపెట్టారు. ఖర్చులు, జమలు కలిపి రూ.1018.23 కోట్ల అంచనాలతో ప్రతిపాదించిన బడ్జెట్‌లో అంత్య నిల్వ రూ.516.04 కోట్ల మిగులుతో ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ అంకెలగారడీ అని, తప్పుల తడక అని వైసిపి సభ్యులు దుయ్యబట్టారు. వైసిపి సభ్యులు బూస రాజలత, అచ్చాల వెంకటరెడ్డి, రోషన్, ఆచారి తదితరులు బడ్జెట్ తప్పుల తడకగా ఉందన్నారు. గత రెండేళ్లలో వచ్చిన ఆదాయం ఈ ఏడాది వచ్చేలా లేదన్నారు. కౌన్సిల్ అనుమతి లేకుండా ఫిక్స్‌డ్ డిపాజిట్లు ఖర్చుపెట్టారని డిప్యూటీ మేయర్ డైమండ్‌బాబు ఆరోపించారు. 2021-22లో రూ.150 కోట్లకు పైగా డిపాజిట్లు ఉంటే ఇప్పుడు ఎంత ఉన్నాయని ప్రశ్నించారు. ప్రస్తుతం రూ.45 కోట్ల డిపాజిట్లు ఉన్నాయని గణాంకశాఖ అధికారి తెలిపారు. కార్పొరేషన్ అధికారులు 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.1018.23 కోట్ల అంచనాలతో బడ్జెట్ రూపొందించినా అభివృద్ధి పనులకు కేవలం రూ.70 కోట్లు మాత్రమే కేటాయించారని డైమండ్ బాబు విమర్శించారు. నిబంధనల ప్రకారం రూ.187 కోట్లు అభివృద్ధి పనులకు కేటాయించాల్సి ఉన్నా రూ.70 కోట్లు కేటాయించడం ఏమిటని ప్రశ్నించారు. సాధారణ నిధులు రూ.169 కోట్లు కేటాయించినట్టు చూపినా ఇందుకు తగిన గణాంకాలు లేవన్నారు. కేటాయింపులు, ఖర్చులు, జమలకు పొంతన లేదన్నారు. వివిధ పథకాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించే నిధులను కూడా ఆదాయంగా చూపడం తగదన్నారు. అభివృద్ధికి తగిన ప్రాధాన్యం ఇచ్చేలా చూస్తామని, సవరణలు, మార్పులు మళ్లీ చేయవచ్చని, బడ్జెట్‌ను ఆమోదించాలని కోవెలమూడి రవీంద్ర అన్నారు. అయితే తాము వ్యతిరేకిస్తున్నామని వైసిపి సభ్యులు ప్రకటించారు. తరువాత బడ్జెట్‌ను ఆమోదించినట్టు ఇన్‌ఛార్జి మేయర్ సజీల ప్రకటించారు.

## ఉత్తమ ప్రదర్శనగా 'నాన్న నేను వచ్చేస్తున్నా' నాటిక బృందానికి
## బహుమతిని ప్రదానం చేస్తున్న శేర్లింగంపల్లి ఎమ్మెల్యే ఆరేకపుడి గాంధీ



**యడ్లపాడు, విశ్వంవాయిస్ న్యూస్**

మండల కేంద్రమైన యడ్లపాడులో మూడ్రోజులపాలు నిర్వహించిన పుచ్చలపల్లి సుందరయ్య కళానిలయం 22వ జాతీయస్థాయి నాటిక పోటీలు ఆదివారం రాత్రి ముగిశాయి. 10 నాటికలను ప్రదర్శించగా విజేతల ఎంపికకోసం 15 మంది న్యాయ నిర్ణేయితలు పరిశీలకులుగా వ్యవహరించారు. ఉత్తమ ప్రదర్శనగా అమృత లహరి థియేటర్స్ వారి 'నాన్న నేను వచ్చేస్తున్నా' నాటిక నిలిచింది. ఇదే నాటికకు ఉత్తమ రచయిత, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ నటీనటుల బహుమతులు వరుసగా దక్కడం విశేషం! ఉత్తమ ద్వితీయ ప్రదర్శనగా 'నా శత్రువు' నాటిక నిలవగా ఇదే నాటికకు ఉత్తమ సంగీత దర్శకుడు, ఉత్తమ నటి, ఉత్తమ సహాయ నటుడు, ఉత్తమ సహాయ నటి బహుమతులు దక్కాయి. ఉత్తమ తృతీయ ప్రదర్శనగా 'జనరల్ బోగీలు' ఎంపికవగా, ఉత్తమ నటీనటులకు వ్యక్తిగత బహుమతులు లభించాయి.బహుమతులను సినీనటుడు అజరు ఘోష్, తెలంగాణలోని శేర్లింగంపల్లి ఎమ్మెల్యే ఆరికపూడి గాంధీ, మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్. లక్ష్మణరావు, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఇన్‌ఛార్జి వీసీ కె.గంగాధర్‌రావు, టీవీ నటుడు నాయుడు గోపి, హార్వెస్ట్ విద్యాసంస్థల అధినేత పోపూరి రవి మారుతి, వేదిక సంస్థ కార్యదర్శి జెవి మోహన్‌రావు అందజేశారు. కార్యక్రమంలో కళానిలయం అధ్యక్షులు డాక్టర్ ముత్తవరపు సురేష్‌బాబు, అరుణకుమారి దంపతులు, కార్యదర్శి ముత్తవరపు రామారావు, నూతలపాటి కాళిదాసు, ముత్తవరపు పద్మారావు పాల్గొన్నారు.వివిధ విభాగాల్లో బహుమతుల వివరాలు..ఉత్తమ రంగాలంకరణ : చిగురు మేఘం, ఉత్తమ ఆహార్యం : నాన్న నేను వచ్చేస్తా, ఉత్తమ నటీనటులు: సోమిశెట్టి అమృత వర్షిణి (నాన్న నేను వచ్చేస్తా), కావూరి సత్యనారాయణ (చిగురు మేఘం), సురభి ప్రభావతి (జనరల్ బోగీలు), గంగోత్రి సాయి (విడాకులు కావాలి), జ్యోతి రాణి (నా శత్రువు) నిలిచారు. ఉత్తమ సహాయ నటులు : నడింపల్లి వెంకటేశ్వర్లు (కిడ్నాప్), వసంత యామిని (విడాకులు కావాలి), నాగరాణి (చిగురు మేఘం), సునయన, వడ్డాది సత్యనారాయణ (నా శత్రువు) దక్కించుకున్నారు.

## కనుమలచెరువు గ్రామ రేషన్ పక్కదారి

**-అక్రమంగా తరలిస్తుండగా గ్రామస్తులు ఇటీవల నిలువరించిన బియ్యంలోడు వాహనం**



**వినుకొండ, విశ్వంవాయిస్**

పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం యథేచ్ఛగా పక్కదారి పడుతోంది. కొందరు డీలర్లు, అధికారులు కుమ్మక్కై సివిల్ సప్లయిస్ గోదాము నుండే బియ్యాన్ని ప్రైవేటు వాహనాల ద్వారా రైస్ మిల్లులకు తరలిస్తూ అక్రమార్జన పొందుతున్నారు. ప్రతినెలా 30వ తేదీ నాటికి బియ్యం డీలర్లకు వస్తే 1-18 తేదీల్లో కార్డుదారులకు పంపిణీ చేయాలి. అయిపే బొల్లాపల్లి మండలం కనుమలచెరువు గ్రామంలో ఏప్రిల్ నెలలో ఇంకా బియ్యాన్ని అందించలేదు. కొన్ని నెలలుగా ఇక్కడ రేషన్‌షాపును ఇన్చార్జిగా గ్రామ సచివాలయ అధికారి నిర్వహిస్తున్నారు. ఈనెల రేషన్ బియ్యం ఇవ్వలేదని సచివాలయ ఉద్యోగిని లబ్ధిదారులు అడిగగా బియ్యం సరఫరా కాలేదని దాటవేస్తున్నట్లు కార్డుదారులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా ఈనెల 4న వినుకొండ ఎంఎల్ఎస్ గోదాం నుండి కనుమల చెరువుకు చెందిన రేషన్ బియ్యంను ప్రైవేటు వాహనంలో పిచికలపాలెం రైస్ మిల్లుకు తరలిస్తుండగా కొందరు ఆ వాహనాన్ని నిలిపేసి ప్రశ్నించారు. ఆ బియ్యం కనుమలచెరువుకు చెందినవని చెప్పి బియ్యం వాహనం వినుకొండకు వచ్చి అక్కనుండి బ్రాహ్మణపల్లి రైస్ మిల్లుకు చేర్చినట్లు తెలిసింది. మరోవైపు రేషన్‌ను పంపిణీ చేయకపోవడంపై రెవెన్యూ సివిల్ సప్లయిస్ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా వారు విచారణ చేస్తామని చెప్పి ఇప్పటికీ చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు వాపోతున్నారు. దీనిపై బొల్లాపల్లి తహశీల్దార్ సుధాకర్‌ను వివరణ కోరగా కనుమల చెరువు గ్రామం మూడవ రేషన్ షాపు కార్డు లబ్ధిదారులకు ఇంకా బియ్యం అందలేదని, 18వ తేదీ లోపు పంపిణీ చేయిస్తామని చెప్పారు.

## వ్యాపారులు కప్పం కట్టాల్సిన పనిలేదు
## ఫ్యాక్టరీని ప్రారంభిస్తున్న మంత్రి రవికుమార్

**చిలకలూరిపేట, విశ్వంవాయిస్ న్యూస్** చిన్న, మధ్య, బడా పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టేందుకు ఏపీ అనుకూల ప్రాంతమని, ప్రపంచ ప్రఖ్యాత గ్రానైట్ ప్రకాశం జిల్లా నుంచి ఎగుమతి అవుతుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. చిలకలూరిపేట మండలం మురికిపూడిలో ఓ ప్రైవేటు గ్రానైట్ ఫ్యాక్టరీని మంత్రి సోమవారం ప్రారంభించి మాట్లాడారు. పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చిన వారికి రాయితీలిచ్చి ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వంలో మాదిరిగా వ్యాపారులపై కక్షసాధింపు చర్యలు లేవని, కప్పం కట్టాల్సిన పనీ లేదని అన్నారు.



## పంట నష్టపోయిన
## రైతుల్ని ఆదుకోవాలి



**నక్కపల్లి, విశ్వంవాయిస్ న్యూస్**

ఈదురుగాలులకు అరటి తోటలు నేలమట్టమవ్వడంతో పంట నష్టపోయిన బాధిత రైతులను ప్రభుత్వపరంగా ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలని ఎపి రైతుసంఘం జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.అప్పలరాజు కోరారు. సోమవారం బాధిత రైతులతో కలిసి, అనకాపల్లి కలెక్టరేట్‌లో కలెక్టర్ విజయకృష్ణన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నక్కపల్లి మండలం చీడిక కొత్తూరు గ్రామంలో శనివారం సాయంత్రం అకస్మాత్తుగా ఈదురుగాలులు వీయడంతో అరటి చెట్లు విరిగిపోయి, పలువురు రైతులకు అపార నష్టం వాటిల్లిందని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. గ్రామానికి చెందిన కౌలు రైతు వీసం నర్సింగరావు చెందిన 5 ఎకరాలు, నగిరెడ్డి వెంకటేష్‌కు చెందిన ఎకరం, గోళ్ళ నరేంద్రకు చెందిన ఎకరం, కర్రి తమ్మారావుకు చెందిన 80 సెంట్లు, కర్రి నాగేశ్వరరావుకు చెందిన 2 ఎకరాలు, వెదుళ్ళ రాజుకు చెందిన రెండు ఎకరాలు, కౌలురైతు వీసం సత్యనారాయణకు చెందిన 2 ఎకరాల అరటి తోటలు ఈదురు గాలులకు పూర్తిగా దెబ్బతినడంతో అపార నష్టం జరిగిందన్నారు.


# ఎపిపిగా శ్రీనివాసరావు

**బాపట్ల, విశ్వంవాయిస్ న్యూస్**



బాపట్ల జిల్లా అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఏపీపీ) గా సీనియర్ న్యాయవాది గవిని శ్రీనివాసరావు నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరించారు. 1993 న్యాయవాదవత్తిని చేపట్టిన శ్రీనివాసరావు 2000లో బాపట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పనిచేశారు. బాపట్ల జిల్లా ఏర్పడ్డాక మొదటి అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా గవిని శ్రీనివాసరావు నియమితులయ్యారు. ఈ సందర్భంగా గవిని శ్రీనివాసరావు మాట్లాడుతూ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ప్రభుత్వం తరపున న్యాయపరమైన అంశాలలో ఎలాంటి రాజీ లేకుండా పనిచేస్తానన్నారు. ఏపీపీగా తన నియమకానికి కృషి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావుకు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కంచర్ల అవినాష్, మాజీ అధ్యక్షుడు విన్నకోట సత్య ప్రసాద్, సీనియర్ న్యాయవాదులు నందనవనం ప్రసాద్, ఆర్.వెంకటేశ్వర్లు, పులిపాక రఘురామ్, నల్లమోతు సుబ్బారావు, జమ్రుద్ బాష, కళ్లం హరినాథ రెడ్డి, అంబటి మురళీ కష్ణ, చల్లా రాజు, ఇమ్మడిశెట్టి కోటేశ్వరరావు, ప్రముఖ ఛార్టర్డ్ అకౌంటెంట్ చాపల సుబ్రహ్మణ్యం, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శీలం శ్రీనివాసరావు అభినందనలు తెలిపారు.

## నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే లక్ష్యం
## ఎమ్మెల్యే బండారు సత్యన్నారాయణమూర్తి



**మాడుగుల, విశ్వంవాయిస్ న్యూస్** : నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించి, వెనుకబడిన మాడుగుల నియోజకవర్గాన్ని ముందుకు నడిపించడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే బండారు సత్యన్నారాయణమూర్తి పేర్కొన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మెగా ఉద్యోగమేళాలో మాట్లాడుతూ నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో అత్యధిక శాతం యువత నిరుద్యోగులుగా ఉన్నారని, రాబోయే నాలుగేళ్లలో అందరికీ ఉద్యోగం, ఉపాధి కల్పనకు చర్యలు తీసుకుంటామన్నారు. నిరుద్యోగ యువత స్వయంఉపాధికి రాయితీ రుణాలను అందజేస్తున్నామని, వాటినీ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఎపి సీడ్ జెడిఎం ఆళ్ల కళ్యాణి మాట్లాడుతూ జాబ్‌మేళాలో ఉద్యోగానికి దరఖాస్తు చేసుకున్న వారికి భోజనం, వసతి, అన్ని సౌకర్యాలు కల్పిస్తూ 13 సెంటర్లల్లో శిక్షణనిచ్చి, నెలకు రూ.13వేలు నుంచి రూ.18వేలు వేతనంతో ఎంఎన్‌సిల్లో ఉద్యోగావకాశాన్ని కల్పిస్తామన్నారు. ఎమ్మెల్యే సత్యన్నారాయణమూర్తి ఆదేశాలతో డిఆర్‌డిఎ పీడీ కె.శచీదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్‌మేళాలో ఎంపిపి తాళ్లపురెడ్డి రాజారాం. మాజీ ఎంపిపి పుప్పాల అప్పలరాజు టిడిపి మండల అధ్యక్షులు అద్దేపల్లి జగ్గారావు,కార్యదర్శి ఉండూరు దేముడు,డేటాప్రో కంప్యూటర్ ప్రైవేట్ లిమిటెడ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఆర్ కె మహంతి, కైట్ స్కిల్ ప్రైవేట్ లిమిటెడ్ సూపర్వైజర్ రామానాయుడు, పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌పై
## కలెక్టర్‌కు ఫిర్యాదు



**చీరాల, విశ్వంవాయిస్ న్యూస్**

భారతదేశ మాజీ ఉపప్రధాని డాక్టర్ జగ్జీవన్‌రామ్ జయంతి రోజున ఎన్నడూ లేని విధంగా మున్సిపల్ కార్యాలయానికి తాళాలు వేసి తమను అగౌరపరిచేలా వ్యవహరించిన చీరాల మున్సిపల్ కమిషనర్ రషీద్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ వెంకటేష్ మురళిని సోమవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను అన్నీ ప్రభుత్వ కార్యాలయాలలో ఘనంగా నిర్వహించాలని ఆదేశాలు జారీచేసినట్లు తెలిపారు. అయితే చీరాల మున్సిపల్ అధికారులు ఆ ఆదేశాలను పెడచెవిన పెట్టి పట్టణ ప్రథమ పౌరుడుని అవమానించినట్లు తెలిపారు. దీంతో స్పందించిన కలెక్టర్ ఈ ఘటనపై విచారణ జరిపించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# గోవా బీచ్‌లో నటాషా చిల్లింగ్

నటాషా స్టాంకోవిక్ పరిచయం అవసరం లేదు. ఇటీవల రెగ్యులర్ గా మీడియా హెడ్‌లైన్స్ లో నిలిచింది ఈ పేరు. ప్రముఖ క్రికెటర్ హార్థిక్ పాండ్యా నుంచి బ్రేకప్ అయిన క్రమంలో నటాషా పేరు మార్మోగింది. ఎదుగుతున్న కుమారుడు అగస్త్య పాండ్యతో కలిసి ఎక్కువ సమయం గడుపుతున్న నటాషా విహారయాత్రల నుంచి వరుస ఫోటోలను షేర్ చేస్తోంది. తాజాగా గోవా బీచ్ లో స్వేచ్ఛగా ఆస్వాధిస్తున్న ఫోటోలను నటాషా స్టాంకోవిక్ షేర్ చేసింది. ఈ ఫోటో(గ్రాఫ్స్ లో నటాషా తన స్నేహితులతో ఫుల్ గా చిల్ అవుతోంది. బికినీ బీచ్ సెల(బ్రేషన్స్ లో తలమునకలుగా ఉన్న నటాషా స్విమ్ సూట్ ట్రీట్ తోను రంజింపజేసింది. మరోవైపు కుమారుడు అగస్త్య తో కలిసి పూల్ లో ఈత కొడుతూ కనిపించింది. అగస్త్యకు ఈత కూడా నేర్పిస్తోంది నటాషా. తాజా ఫోటోషూట్ ఇంటర్నెట్‌లో వేగంగా వైరల్ అవుతోంది. ఆఫ్టర్ బ్రేకప్ నటాషా ఫుల్ గా స్వేచ్ఛా జీవనాన్ని ఆస్వాధిస్తోందని అభిమానులు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ బ్యూటీ తదుపరి తన నటనా కెరీర్ ని పునరుద్ధరించే పనిలో ఉంది. ఇప్పటికే బుల్లితెర వెండితెర ప్రయత్నాలను ప్రారంభించిందని సమాచారం.

# లెనిన్ గ్లింప్స్ అదుర్స్



అఖిల్ కథల విషయంలో శ్రద్ధ తీసుకుంటున్నారట. ఇప్పుడు రెండేళ్ల తర్వాత గుడ్ న్యూస్ చెప్పారు అఖిల్. బర్త్ డే సందర్భంగా ఆ సినిమా గ్లింప్స్ ను రిలీజ్ చేశారు. వినరో భాగ్యము విష్ణు కథతో ఇప్పటికే మూవీ లవర్స్ ను మెప్పించిన మురళీ కిషోర్ అబ్బూరు.. అఖిల్ కొత్త మూవీని తెరకెక్కిస్తున్నారు. ఎప్పటి నుంచో టాక్ వస్తున్నట్లు లెనిన్ అనే టైటిల్ నే ఫిక్స్ చేశారు. అన్నపూర్ణ స్టూడియోస్ తో పాటు సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్లపై అక్కినేని నాగార్జున, నాగవంశీ సంయుక్తంగా నిర్మిస్తున్న లెనిన్ లో యంగ్ బ్యూటీ శ్రీలీల హీరోయిన్ గా నటిస్తున్నారు. రాయలసీమ బ్యాక్ డ్రాప్ తో రూపొందుతున్న లెనిన్ మూవీ గ్లింప్స్.. ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. అందరినీ ఆకట్టుకుని దూసుకుపోతోంది. స్టన్నింగ్ విజువల్స్ తో గ్లింప్స్ స్టార్ట్ అవ్వగా.. రథం ఎంట్రీ ఇచ్చింది. అప్పుడే మాస్ లుక్ లో అఖిల్ చేతిలో ఆయుధంతో నడుస్తూ కనిపించారు. గతాన్ని తరమటానికి పోతా.. మా నాయిన నాకో మాట సెప్పినాడు. పుట్టేటప్పుడు ఊపిరి ఉంటాదిరా పేరు ఉండదు. అట్నే పోయేటప్పుడు ఊపిరి ఉండదు పేరు మాత్రమే ఉంటాది. ఈ పేరు ఎట్లా నిలబడాలి అంటే అంటూ ఓ రేంజ్ లో సాగింది గ్లింప్స్. ఆ తర్వాత అఖిల్, శ్రీలీలను రివీల్ చేశారు మేకర్స్. మాస్ లుక్ లో హీరో ఉండగా.. ఆయనను చేతిని పట్టుకుని హీరోయిన్ నిలబడి ఉన్నారు.

## సినీ వాయిస్ CINEMA

# అందాల గోల్డెన్ మీనూ!



ఫెమినా మిస్ ఇండియా 2018 పోటీల్లో హర్యానా తరఫున ప్రాతినిధ్యం వహించిన ముద్దుగుమ్మ మీనాక్షి చౌదరి. మిస్ ఇండియా గ్రాండ్ ఇంటర్నేషనల్ 2018 కిరీటాన్ని గెలుచుకున్న మీనాక్షి చౌదరి టాలీవుడ్‌లో 2021లో ఇచట వాహనములు నిలుపరాదు సినిమాతో పరిచయం అయింది. ఆ సినిమా నిరాశ పరచినా త్రివిక్రమ్ దృష్టిలో పడింది. ఆ సమయంలోనే మీనాక్షి చౌదరి నటన గురించి త్రివిక్రమ్ అభినందించాడు. అంతే కాకుండా ఆమెకు మంచి భవిష్యత్తు ఉంటుంది అన్నాడు. కట్ చేస్తే ప్రస్తుతం టాలీవుడ్‌లో మీనాక్షి పరిస్థితి ఏంటో అందరికీ తెల్సిందే. మోస్ట్ వాంటెడ్ హీరోయిన్స్ జాబితాలో మీనాక్షి చౌదరి నిలిచింది. ఈ ఏడాది ఆరంభంలో సంక్రాంతి సందర్భంగా వచ్చిన సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో ఈ అమ్మడు బాక్సాఫీస్ వద్ద బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెల్సిందే. సంక్రాంతికి వస్తున్నాం సినిమాలో లేడీ పోలీస్ ఆఫీసర్‌గా కనిపిస్తూనే అందంగా కనిపించడంతో స్టార్ హీరోల దృష్టిని ఆకర్షించింది. ఈ ఏడాదిలో మొదటి విజయాన్ని తన ఖాతాలో వేసుకున్న మీనూ ఇదే ఏడాది మరో రెండు మూడు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం సినిమాలు షూటింగ్ దశలో ఉన్నాయి. ఇదే సమయంలో ఈమె సోషల్ మీడియా ద్వారా తెగ సందడి చేస్తూ ఉంది. అందాల ఆరబోత ఫోటోలతో చూపు తిప్పనివ్వడం లేదు. ఇన్‌స్టాగ్రామ్‌లో దాదాపుగా రెండున్నర మిలియన్‌ల ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న మీనాక్షి చౌదరి రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా మరోసారి తన అందమైన ఫోటోలను షేర్ చేసింది.

# నెవ్వర్ బిఫోర్ ప్లాన్ సామీ



భారతీయ సినిమా చరిత్రలో ఇప్పటివరకు చూడనటువంటి ప్రాజెక్టుతో అల్లు అర్జున్, దర్శకుడు అట్లీ గ్రాండ్ లెవెల్ ప్లాన్ సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. 'పుష్ప 2' అనంతరం అల్లు అర్జున్ ఎలాంటి చిత్రాన్ని ఎంచుకుంటాడా అని అభిమానులు ఎదురు చూస్తున్న తరుణంలో, ఈ చిత్రానికి సంబంధించిన ఎనౌన్స్ మెంట్ వీడియోతోనే ఊహించని కిక్ ఇచ్చారు. ఇది ఒక సాధారణ సినిమా కాదు, భారతీయ సినిమా స్థాయిని కొత్త ఎత్తుకు తీసుకెళ్లే ప్రయత్నం అని అర్థమవుతుంది. సన్ పిక్చర్స్ సంస్థ నిర్మిస్తున్న ఈ చిత్రానికి సంబంధించి విడుదలైన ప్రోమోలో, అల్లు అర్జున్ అట్లీ అమెరికాలో ప్రముఖ గ్రాఫిక్స్ సంస్థల వద్ద సమావేశమవుతున్న దృశ్యాలు చూపించారు. 'అవతార్', 'ఐరన్ మ్యాన్', 'ట్రాన్స్‌ఫార్మర్స్', 'అవెంజర్స్' లాంటి చిత్రాలకు పనిచేసిన అంతర్జాతీయ నిపుణులు ఈ సినిమాపై ప్రశంసలు గుప్పించారు. "ఈ కథ విన్న వెంటనే ఆశ్చర్యపోయాం... ఇది ఇప్పటి వరకు వినని గొప్ప కథ" అని వారు చెప్పారు. ఇంతకు ముందు మన తెలుగు చిత్రాలలో ఈ స్థాయిలో ప్రణాళికలు జరగలేదు. చిత్రీకరణ ప్రారంభం కాకముందే ఈ విధంగా టెక్నికల్ ఏర్పాట్లు చేయడం గొప్ప విషయం. "కల్పన ఆవేశంతో కలిసే చోటు", "సరిహద్దులు దాటి కొత్త లోకాలు నిర్మించటం" వంటి ట్యాగ్ లతో ఈ సినిమా స్వరూపాన్ని ఆవిష్కరించారు. ఇది సాధారణ సూపర్ హీరో చిత్రంగా కాకుండా, అంతర్జాతీయ ప్రమాణాలతో ఉండే కథాంశమని సమాచారం. లాస్ ఏంజెల్స్‌లోని లోలా గ్రాఫిక్స్, ఫ్రాక్చర్డ్ ఎఫెక్ట్స్, స్పెక్ట్రల్ మోషన్, ఐరన్ హెడ్ స్టూడియో, ఐఎల్ఎమ్ టెక్నోప్రాప్స్ వంటి ప్రముఖ సంస్థలు ఈ చిత్రానికి పనిచేస్తున్నాయని అర్థమవుతుంది. ఆస్కార్ అవార్డు గెలిచిన నిపుణులు ఈ సినిమాకి సహకరించటం విశేషం. కేవలం గ్రాఫిక్స్ కోసం ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయడం, ప్రయోగాత్మక పద్ధతులపై అధ్యయనం చేయడం చూస్తే ఈ సినిమా ఎంత గొప్ప స్థాయిలో రూపొందుతున్నదో అర్థమవుతుంది. ఈ చిత్రం 2026లో విడుదల కావాలని లక్ష్యంగా పెట్టుకుని ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఈ ఏడాది మధ్యలో చిత్రీకరణ ప్రారంభమవుతుంది. సన్ పిక్చర్స్ అధినేత కలానిధి మారన్ ఈ ప్రాజెక్ట్‌పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ఇప్పటికే విడుదలైన వీడియో లు సోషల్ మీడియాలో చర్చకు దారి తీశాయి. చిత్రంలో గ్రాఫిక్స్, 3%ణ% ఫార్మాట్, జంతువులకు సంబంధించిన సీన్స్ పద్ధతులపై అత్యుత్తమ ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇంతటి భారీ ప్రణాళికలతో బన్నీ చేస్తున్న ఈ ప్రయోగాత్మక చిత్రం భారతీయ సినిమా స్థాయిని ప్రపంచానికి చాటేలా ఉంది. ఇది పాన్ ఇండియా కాదు... పాన్ వరల్డ్ స్థాయిలో రూపొందుతున్న సినిమా. అల్లు అర్జున్ ఈ ప్రాజెక్ట్‌కు పూర్తిగా కట్టుబడి, వ్యక్తిగతంగా గ్రాఫిక్స్ బృందాలను కలుసుకుంటున్న తీరు చూస్తే ఇది ఆయన సినీ జీవితంలో ఒక కీలక మలుపు కానుంది. ఏదేమైనా అట్లీ అల్లు అర్జున్ ప్లాన్ గట్టిగానే ఉండనున్నట్లు అర్థమవుతుంది.

# అందాల స్టైలిష్ బాపు బొమ్మ!



టాలీవుడ్‌లో ఈమె చేసిన అత్తారింటికి దారేది సినిమాతో మంచి గుర్తింపు దక్కింది. ఆ సినిమాలో సమంత హీరోయిన్‌గా నటించినప్పటికీ ఈమెకు గుర్తింపు లభించింది. కన్నడ మూవీ పోర్కి సినిమాతో సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ ప్రణీత సుభాష్. కన్నడ సినిమాతో ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ఈమె ఆ తర్వాత తెలుగు, హిందీ, తమిళ్, మలయాళం సినిమాల్లోనూ నటించింది. తెలుగులో 2010లో ఎమ్ పిల్లో ఎమ్ పిల్లాడో, బావ సినిమాల్లో నటించింది. ఎంట్రీ ఇచ్చిన ఏడాదిలోనే ఏకంగా మూడు సినిమాల్లో నటించిన ఈమె ఆ తర్వాత వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన అవసరం రాలేదు. సోషల్ మీడియాలోనూ ఈమెకు మంచి క్రేజ్ దక్కింది. టాలీవుడ్‌లో ఈమె చేసిన అత్తారింటికి దారేది సినిమాతో మంచి గుర్తింపు దక్కింది. ఆ సినిమాలో సమంత హీరోయిన్‌గా నటించినప్పటికీ ఈమెకు గుర్తింపు లభించింది.పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన ఆ సినిమాలో ప్రణీతకు బాపు బొమ్మ అంటూ సాంగ్ ఉంది. ఆ పాట కారణంగా ప్రణీతను తెలుగు ప్రేక్షకులు బాపు బొమ్మ అంటూ పిలుచుకుంటూ ఉంటారు. సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను, వీడియోలను షేర్ చేస్తూ ఉండే ప్రణీత సుభాష్ తాజాగా మరోసారి తన అందమైన ఫోటోలను, వీడియోలను షేర్ చేసింది. ఆకట్టుకునే అందంతో పాటు, మంచి ఫిజిక్ ఈమె సొంతం అనే విషయం ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అందుకే ఈ అమ్మడు తెలుగులో మరిన్ని సినిమాల్లో నటించే అవకాశాలు దక్కించుకుంటూ ఉంది. ఈమధ్య కాలంలో కాస్త స్లో అయింది అనిపించినా ముందు ముందు మరిన్ని సినిమాలు చేయనుందని ఈ ఫోటోలను చూస్తే అనిపిస్తుంది. ప్రణీత సుభాష్ సోషల్ మీడియాలో తాజాగా షేర్ చేసిన ఈ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. మొబైల్‌లోని ఫోటోలను స్క్రోల్ చేస్తూ ఉంటే ఈ అందమైన ఫోటోలు కనిపించాయి అంటూ సరదాగా ఈ ఫోటోలను షేర్ చేసింది. ప్రణీతను ఈ క్లిక్స్‌లో చాలా స్టైలిష్ అవతార్‌లో చూడవచ్చు. అంతే కాకుండా ఈమె లుక్‌కు మంచి ప్రశంసలు దక్కుతున్నాయి. సోషల్ మీడియాలో ప్రణీత ఎప్పుడు ఫోటోలు షేర్ చేసినా కూడా వైరల్ కావడం మనం చూస్తూనే ఉంటాం. మరోసారి ఈ అమ్మడి అందాల ఆరబోత ఫోటోలు వైరల్ అయ్యాయి. అందాల స్టైలిష్ బాపు బొమ్మ ఫోటోలను షేర్ చేయడం ద్వారా అందరి దృష్టిని ఈ అమ్మడు ఆకట్టుకుంటోంది. స్టైలిష్ గాగుల్స్‌తో పాటు, సింపుల్ హెయిర్ స్టైల్‌తో బ్లూ షర్ట్ ధరించి ఒక స్పెషల్ ఫుడ్ ఐటెంను తింటున్న ప్రణీత సుభాష్ ఫోటో అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. పెళ్లి చేసుకుని తల్లి అయిన తర్వాత కూడా ప్రణీత సుభాష్ సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేస్తూ వచ్చింది. ఈసారి స్కిన్ షో చేయకున్నా క్యూట్ అందం కారణంగా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దాదాపుగా ఆరున్నర మిలియన్‌ల ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న ఈ అమ్మడు షేర్ చేసే ప్రతి ఫోటోకు లక్షల్లో లైక్స్, కామెంట్స్ వస్తున్నాయి. ఈ ఫోటోలకు సైతం మంచి స్పందన దక్కింది. ఇంత అందంగా ఉన్న ప్రణీతకు మరికొంత కాలం సినిమాల్లో హీరోయిన్‌గా ఆఫర్లు రావాల్సిందే అంటూ ఆమె ఫాలోవర్స్ కామెంట్స్ చేస్తున్నారు.




VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com